RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

అన్వేషణనేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 131 | శుక్రవారం 18 సెప్టెంబర్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



2 లో..

ప్రతీ ఆశీర్వాదం నా

సంకల్పాన్ని మరింత బలపరుస్తుంది

దేశసేవ పట్ల తన సంకల్పాన్ని మరింత బలోపేతం చేస్తా

ప్రధాని నరేంద్ర మోదీ

దేశవ్యాప్తంగా అందుతున్న విషెష్‌పై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. తన 76వ పుట్టినరోజు సందర్భంగా వెల్లువెత్తుతున్న శుభాకాంక్షలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ చేపట్టిన 'ఆశీర్వాద్ కా దియా' కార్యక్రమంపై ఆయన మాట్లాడుతూ.. ప్రజల ప్రేమాభిమానాలు తనను ఎంతగానో ఆకట్టుకున్నా యన్నారు. ప్రజల నుంచి అందుతున్న ఆశీర్వాదాలు దేశసేవ పట్ల తన సంకల్పాన్ని మరింత బలోపేతం చేస్తాయని చెప్పుకొచ్చారు. మోదీ పుట్టిన రోజును పురస్కరించుకుని గాయని స్నేహా శంకర్, కళాకారుడు అమన్ పంత్ రూపొందించిన 'ఆశీర్వాద్ కా దియా' ప్రత్యేక గీతాన్ని విడుదల చేశారు. మోదీ జన్మ దినంతో పాటు ఆయన 25 ఏళ్ల ప్రజా జీవితాన్ని గుర్తుచేస్తూ ఈ పాటను అంకితం చేశారు.

2029 ప్రధాని అభ్యర్థి రేసు:

రాహుల్ గాంధీ వర్సెస్ సీఎం విజయ్?

లోక్‌సభ 2029 ఎన్నికల ప్రధాని అభ్యర్థిత్వంపై తమిళనాడు కాంగ్రెస్, నటుడు ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (ుఎఖ) కూటమి మధ్య అభిప్రాయభేదాలు భగ్గుమన్నాయి. తాజాగా తమిళనాడు కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కే సెల్వపెరుంథగై చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి.రాహుల్ గాంధీని ప్రధాని అభ్యర్థిగా ఆమోదించాలి: కాంగ్రెస్ మిత్రపక్షాలన్నీ రాహుల్ గాంధీని 2029 ప్రధాని అభ్యర్థిగా స్పష్టంగా ఆమోదించాలని సెల్వపెరుంథగై డిమాండ్ చేశారు. రాహుల్ నాయకత్వాన్ని అంగీకరించని పార్టీలతో పొత్తు కొనసాగి ంచడంలో అర్థం లేదని ఆయన వ్యాఖ్యానించారు.

2

టాటా గ్రూప్ ఛైర్మన్‌గా మరో

ఐదేళ్లపాటు ఎన్. చంద్రశేఖరన్

టాటా సన్స్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా ఎన్. చంద్రశేఖరన్ (63) పదవీకాలాన్ని మరో ఐదేళ్ల పాటు పొడిగిస్తూ బోర్డు ఆమోదం తెలిపింది. ఇవాళ (గురువారం) ముంబైలోని బాంబే హౌస్‌లో జరిగిన టాటా సన్స్ బోర్డు సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.మునుపటి నిర్ణయం ఉపసంహరణ: ఈ ఏడాది ఆగస్టు 12న చంద్రశేఖరన్ తన ప్రస్తుత పదవీకాలం పూర్తి కాగానే మూడోసారి ఛైర్మన్‌గా కొనసాగే ఉద్దేశం లేదని ప్రకటించారు. అయితే, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (=దీ×) నిబంధనలు, మారిన పరిస్థితుల దృష్ట్యా నామి నేషన్ అండ్ రెమ్యూనరేషన్ కమిటీ (చీ=జ) ఆయన ను మళ్లీ బాధ్యతలు స్వీకరించాల్సిందిగా కోరింది.

2

మోదీజీ.. మీ రాజకీయ పరిజ్ఞానం అద్భుతం: పుతిన్

ఇంటర్‌నెట్ డెస్క్: ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆయనకు 'ఎక్స్'లో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సం దర్భంగా మోదీపై పుతిన్ పొగడ్తల వర్షం కురిపించారు. 'మీతో(మోదీ) మాట్లాడటం నాకు ఎప్పుడూ సంతోషమే. మీ రాజకీయ తెలివి, ముందుచూపు అద్భుతం. అవి నన్నెంతగానో మెప్పించాయి. అలాగే, ఢిల్లీలో ఇటీవల జరిగిన బ్రిక్స్ సదస్సులో మీరు నన్ను సాదరంగా ఆహ్వానించారు. అంతర్జాతీయ వేదికపై మీకు ఎంతో ప్రాధాన్యం ఉందని గుర్తించాను' అని పుతిన్ పేర్కొన్నారు. కాగా.. పుతిన్‌తో పాటు పలు దేశాల అధినేతలు కూడా ప్రధాని మోదీకి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.

'సెమీకాన్ ఇండియా-2026'కు

ప్రధాని మోదీ శ్రీకారం

2

దేశీయ సెమీకండక్టర్ తయారీకి మరింత ఊతమిచ్చేలా కీలక ముందడుగు వేసింది భారత్. సెమీకాన్ ఇండియా-2026 సదస్సులో భాగంగా.. పంజాబ్‌లోని మొహాలీ సీడీఐఎల్ సెమీకండక్టర్ ఏటీఎంపీ ప్లాంట్, గుజరాత్‌లోని పల్సానా సుచీ సెమీకాన్ ఓశాట్ ప్లాంట్‌లో వాణిజ్య ఉత్పత్తిని ప్రధాని నరేంద్ర మోదీ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్‌లో ఏజెంటిక్ ఏఐ, టోకెనైజేషన్, క్వాంటమ్ టెక్నాలజీ ద్వారా సమ్మిళిత ఆర్థిక సేవలపై చర్చలు జరిగాయన్నారు.

2

తెలంగాణలో రెండు

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు కసరత్తు షురూ

తెలంగాణలో రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు కసరత్తు మొదలైంది. 2027 మార్చిలో రెండు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి.

ఇద్దరి ఆస్తులపై విచారణ

జరపాలి.. సీఎం రేవంత్‌కు కేటీఆర్ ఛాలెంజ్

2

సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈరోజు(గురువారం) మీడియాతో మాట్లాడుతూ.. సీఎం పదవికి రేవంత్ కళంకం తెస్తున్నారని.. అన్ని రంగాల్లో రేవంత్ ప్రభుత్వం అట్టర్‌ఫ్లాప్ అంటూ వ్యాఖ్యానించారు. ఇది సర్వభ్రష్ట ప్రభుత్వమంటూ దుయ్యబట్టారు. శిఖర సమానమైన కేసీఆర్‌పై రేవంత్ నోరుపారేసుకుంట ున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

క్షుద్రపూజల ఆరోపణలు.. మహేశ్ గౌడ్,

అద్దంకి దయాకర్‌పై హరీశ్ రావు పరువునష్టం దావా

2

క్షుద్రపూజలు చేయిస్తున్నారన్న ఆరోపణలపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. తనపై ఉద్దేశపూర్వకంగానే అసత్య ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ నేతలపై మండిపడ్డారు. ఈ నేపథ్యంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌కు హరీశ్ రావు ఇప్పటికే లీగల్ నోటీసులు జారీ చేశారు.

22ఎ పాపం కాంగ్రెస్‌ది కాదు..

బీఆర్ఎస్ భూ దోపిడీపై విచారణ: మహేశ్ గౌడ్

2

తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్‌తో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సమావేశమయ్యారు. పార్టీ అంతర్గత వ్యవహారాలు, పదవుల నియామకాలపై చర్చించారు. అనంతరం మహేశ్ మీడియాతో మాట్లాడుతూ.. 22ఏ పాపం కాంగ్రెస్ పార్టీది కాదని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం భూ దోపిడి చేసిందని ఆరోపించారు. ఉద్యమాలు చేసిన వారు సర్వం కోల్పోతే.. కేసీఆర్ కుటుంబం మాత్రం భూములను కొల్లగొట్టిందని విమర్శించారు. భూ దోపిడిపై విచారణ జరుగుతుందని తెలిపారు. జ్యుడీషియల్ విచారణ జరగాలా? లేదా? అనేది సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయిస్తారన్నారు.

ప్రతీ ఆశీర్వాదం నా సంకల్పాన్ని మరింత బలపరుస్తుంది

'సెమీకాన్ ఇండియా-2026'కు ప్రధాని మోదీ శ్రీకారం

ఇంటర్నెట్ డెస్క్:

దేశీయ సెమీకండక్టర్ తయారీకి మరింత ఊతమిచ్చేలా కీలక ముందడుగు వేసింది భారత్. సెమీకాన్ ఇండియా–2026 సదస్సులో భాగంగా.. పంజాబ్‌లోని మొహాలీ సీడీఐఎల్ సెమీకండక్టర్ ఏటీఎంపీ ప్లాంట్, గుజరాత్‌లోని పల్సానా సుచీ సెమీకాన్ ఓశాట్ ప్లాంట్‌లో వాణిజ్య ఉత్పత్తిని ప్రధాని నరేంద్ర మోదీ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్‌లో ఏజెంటిక్ ఏఐ, టోకెనైజేషన్, క్వాంటమ్ టెక్నాలజీ ద్వారా సమ్మిళిత ఆర్థిక సేవలపై చర్చలు జరిగాయన్నారు. దేశంలో సుమారు 3వేల కిలోమీటర్ల డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. సవాళ్లతో కూడిన పరిస్థితుల్లోనూ భారత్ 7.8 శాతం త్రైమాసిక వృద్ధిరేటును సాధించిందని పేర్కొన్నారు.'సిలికాన్ టు సిస్టమ్స్: బిల్డింగ్ ద ఎకోసిస్టమ్' అనే థీమ్‌తో సెమీకాన్ ఇండియా–2026 కార్యక్రమాన్ని భారత్ చేపట్టింది. సెమీకండక్టర్ రంగానికి చెందిన అంతర్జాతీయ, భారతీయ కంపెనీలు, విధాన నిర్ణేతలు, పెట్టుబడిదారులు, పరిశోధకులు, స్టార్టప్‌లు, విద్యా సంస్థలు, విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. సెమీకండక్టర్ తయారీలో అవసరమైన ముడి పదార్థాలు, పరికరాలు, చిప్ డిజైన్, ఫ్యాబ్రికేషన్, అడ్వాన్స్‌డ్ ప్యాకేజింగ్, ఎలక్ట్రానిక్స్, సిస్టమ్స్ వరకు మొత్తం ప్రక్రియనంతా ఒకే వేదికపై ప్రదర్శిస్తున్నారు. మూడు రోజులపాటు జరిగే ఈ సదస్సు, ప్రదర్శనలో 600కుపైగా కంపెనీలు పాల్గొంటున్నాయి. సుమారు 50 వేల మంది సందర్శకులు హాజరవుతున్న ఈ కార్యక్రమంలో.. 52 దేశాలకు చెందిన ప్రతినిధులు, 400 కుపైగా ఎగ్జిక్యూటివ్‌లు, 150 మందికి పైగా వక్తలున్నారు.కాగా.. సెమీకండక్టర్ రంగంలోని మొత్తం వాల్యూ చైన్‌ను ప్రజలకు పరిచయం చేసేందుకు 'శాండ్ టూ సిలికాన్ టూ సిస్టమ్స్' పేరిట స్పెషల్ ఎక్స్పీరియన్స్ షోను ఏర్పాటుచేశారు. ఇసుక నుంచి సిలికాన్ తయారీ, అక్కడి నుంచి చిప్, చివరకు ఎలక్ట్రానిక్ వ్యవస్థగా మారే ప్రక్రియను ఇందులో చూపిస్తున్నారు. ఇందుకోసం జపాన్, దక్షిణ కొరియా, మలేసియా, నెదర్లాండ్స్, సింగపూర్, స్వీడన్ దేశాలకు చెందిన 6 ప్రత్యేక పెవిలియన్లను ఏర్పాటుచేశారు. 12 రాష్ట్రాల బూత్‌లతో పాటు స్టార్టప్ పెవిలియన్, ఇన్నోవేషన్ షోకేస్, విద్యార్థుల హ్యాకథాన్, నైపుణ్యాభివృద్ధి పెవిలియన్‌నూ ఏర్పాటు చేశారు. చిప్‌ల తయారీ నుంచి వాటి ప్యాకేజింగ్, ఎలక్ట్రానిక్ పరికరాల రూపకల్పన వరకు సెమీ కండక్టర్ తయారీలో దేశీయ సామర్థ్యాన్ని పెంచుకునేందుకు ఇవి కీలకపాత్ర పోషించనున్నాయి. దేశంలో సెమీకండక్టర్ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడం, పెట్టుబడులు, ఆవిష్కరణలు, సాంకేతిక భాగస్వామ్యాలు, మానవ వనరుల అభివృద్ధికి ఈ సదస్సు వేదికగా నిలుస్తోంది.

2029 ప్రధాని అభ్యర్థి రేసు: రాహుల్ గాంధీ వర్సెస్ సీఎం విజయ్?

: లోక్‌సభ 2029 ఎన్నికల ప్రధాని అభ్యర్థిత్వంపై తమిళనాడు కాంగ్రెస్, నటుడు ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) కూటమి మధ్య అభిప్రాయభేదాలు భగ్గుమన్నాయి. తాజాగా తమిళనాడు కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కే సెల్వపెరుంథగై చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి.రాహుల్ గాంధీని ప్రధాని అభ్యర్థిగా ఆమోదించాలి: కాంగ్రెస్ మిత్రపక్షాలన్నీ రాహుల్ గాంధీని 2029 ప్రధాని అభ్యర్థిగా స్పష్టంగా ఆమోదించాలని సెల్వపెరుంథగై డిమాండ్ చేశారు. రాహుల్ నాయకత్వాన్ని అంగీకరించని పార్టీలతో పొత్తు కొనసాగించడంలో అర్థం లేదని ఆయన వ్యాఖ్యానించారు.విజయ్ పేరు ప్రచారంలోకి: టీవీకే పార్టీలోని కొందరు నాయకులు తమ అధినేత విజయ్‌ను 2029 జాతీయ ఎన్నికలకు జాతీయ స్థాయి నాయకుడిగా, ప్రధాని రేసులో ఉండే ముఖ్యనేతగా ప్రచారం చేయడంతో కాంగ్రెస్‌లో అసంతృప్తి మొదలైంది.కాంగ్రెస్ అంతర్గత విభేదాలు: సెల్వపెరుంథగై వ్యాఖ్యలపై సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ప్రవీణ్ చక్రవర్తి తీవ్రంగా స్పందించారు. సెల్వపెరుంథగైకు కూటమి గురించి మాట్లాడే అధికారిక హోదా లేదని ఎద్దేవా చేశారు. టీవీకేతో తమ సంబంధాలు బలంగా ఉన్నాయని, ఎలాంటి గందరగోళం లేదని చెప్పారు.ఎదురుదాడి: చక్రవర్తి వ్యాఖ్యలపై సెల్వపెరుంథగై సామాజిక మాధ్యమాల ద్వారా స్పందిస్తూ.. కేవలం సమావేశాల్లో కలిసి నవ్వినంత మాత్రాన, విజయ్ పార్టీ రాహుల్ గాంధీని ప్రధానిగా ఆమోదించినట్లు కాదని ఘాటుగా సమాధానమిచ్చారు. మొదట ఈ వివాదానికి'ఇండియా టుడే – సీఓటర్' నిర్వహించిన 'మూడ్ ఆఫ్ ది నేషన్' జాతీయ సర్వే ప్రధాన కారణమైంది. ఈ సర్వేలో 2029 ప్రధాని అభ్యర్థిగా నరేంద్ర మోదీ అగ్రస్థానంలో నిలవగా, రాహుల్ గాంధీ 27శాతం మద్దతుతో రెండో స్థానంలో నిలిచారు. ఆశ్చర్యకరంగా తమిళనాడు సీఎం విజయ్‌కు జాతీయ స్థాయిలో 9.2శాతం మద్దతు లభించి ఆయన మూడో స్థానంలో నిలిచారు. సర్వేలో విజయ్‌కి లభించిన పాపులారిటీని చూసి టీవీకే పార్టీ శ్రేణులు, అభిమానులు సోషల్ మీడియాలో 'ఎఱుపఃఎ టఠీటీ౯ఎీ' క్యాంపెయిన్‌ను విపరీతంగా ట్రెండ్ చేయడం మొదలుపెట్టారు.ఈ సర్వే ఫలితాల ఆధారంగా టీవీకే నేతలు విజయ్‌ని ప్రధాని రేసులోకి తీసుకురావడంపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. తమిళనాడు కాంగ్రెస్ నేతలు సర్వే ఫలితాలను కొట్టిపారేస్తూ.. 'ప్రతి సంబర్ నిజాన్ని చెప్పదు, ప్రతి సర్వే ప్రజాభిప్రాయం కాజాలదు' అని వ్యాఖ్యానించారు. కూటమిలో ఉంటూ రాహుల్ గాంధీ కాకుండా విజయ్ పేరును ప్రమోట్ చేయడాన్ని తప్పుబడుతూ తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. సంఖ్యల రూపంలో వచ్చిన ఈ ఒక్క సర్వే ఫలితమే కాంగ్రెస్–టీవీకే పొత్తులో ప్రధాని అభ్యర్థిత్వంపై పెద్ద వివాదానికి తెరలేపింది.2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల అనంతరం ఏర్పడిన సెక్యులర్ సోషల్ జస్టిస్ విక్టరీ అలయన్స్ (ఎఎజీశా) భాగస్వామ్యంలో కాంగ్రెస్ కీలక పాత్ర పోషిస్తోంది. అయితే, రాబోయే సార్వత్రిక ఎన్నికల నాటికి ప్రధాని పీఠంపై రాహుల్ గాంధీ, విజయ్ మద్దతుదారుల నుంచి భిన్నమైన అభిప్రాయాలు రావడం ఈ పొత్తు భవిష్యత్తుపై కొత్త ప్రశ్నలను రేకెత్తిస్తోంది.

టాటా గ్రూప్ ఛైర్మన్‌గా మరో ఐదేళ్లపాటు ఎన్. చంద్రశేఖరన్

టాటా సన్స్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా ఎన్. చంద్రశేఖరన్ (63) పదవీకాలాన్ని మరో ఐదేళ్ల పాటు పొడిగిస్తూ బోర్డు ఆమోదం తెలిపింది. ఇవాళ (గురువారం) ముంబైలోని బాంబే హౌస్‌లో జరిగిన



టాటా సన్స్ బోర్డు సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.మునుపటి నిర్ణయం ఉపసంహరణ: ఈ ఏడాది ఆగస్టు 12న చంద్రశేఖరన్ తన ప్రస్తుత పదవీకాలం పూర్తి కాగానే మూడోసారి ఛైర్మన్‌గా కొనసాగే ఉద్దేశం లేదని ప్రకటించారు. అయితే, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (=దీ×) నిబంధనలు, మారిన పరిస్థితుల దృష్ట్యా నామినేషన్ అండ్ రెమ్యూనరేషన్ కమిటీ (టీ=జ) ఆయనను మళ్లీ బాధ్యతలు స్వీకరించాల్సిందిగా కోరింది.నోయెల్ టాటా వ్యతిరేకత: టాటా ట్రస్ట్ ఛైర్మన్, టాటా సన్స్ బోర్డు డైరెక్టర్ నోయెల్ టాటా మాత్రమే ఈ పునర్నియామక తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు వేశారు.ఐపీఓ (గ్రూ) వివాదం: టాటా సన్స్ కంపెనీని స్టాక్ మార్కెట్‌లో లిస్టింగ్ (గ్రూ) చేయడాన్ని నోయెల్ టాటా మొదటి నుంచి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. మరోవైపు, టాటా సన్స్‌లో దాదాపు 18శాతం వాటా కలిగిన షాపూర్జీ పల్లోంజీ (గ్రూ) గ్రూప్ కంపెనీ లిస్టింగ్‌కు అనుకూలంగా ఉంది.2017 నుంచి టాటా సన్స్ ఛైర్మన్‌గా సేవలందిస్తున్న చంద్రశేఖరన్ నాయకత్వంలో గ్రూప్ మరింత విస్తరించడంతో, బోర్డు మెజారిటీ సభ్యులు ఆయన వైపే మొగ్గు చూపారు.

దేశసేవ పట్ల తన సంకల్పాన్ని మరింత బలోపేతం చేస్తా ప్రధాని నరేంద్ర మోదీ

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

దేశవ్యాప్తంగా అందుతున్న విషెస్‌పై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. తన 76వ పుట్టినరోజు సందర్భంగా వెల్లువెత్తుతున్న శుభాకాంక్షలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ చేపట్టిన 'ఆశీర్వాద్ కా దియా' కార్యక్రమంపై ఆయన మాట్లాడుతూ.. ప్రజల ప్రేమాభిమానాలు తనను ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు. ప్రజల నుంచి అందుతున్న ఆశీర్వాదాలు దేశసేవ పట్ల తన సంకల్పాన్ని మరింత బలోపేతం చేస్తాయని చెప్పుకొచ్చారు. మోదీ పుట్టిన రోజును పురస్కరించుకుని గాయని స్నేహ శంకర్, కళాకారుడు అమన్ పంత్ రూపొందించిన 'ఆశీర్వాద్ కా దియా' ప్రత్యేక గీతాన్ని విడుదల చేశారు. మోదీ జన్మ దినంతో పాటు ఆయన 25 ఏళ్ల ప్రజా జీవితాన్ని గుర్తుచేస్తూ ఈ పాటను అంకితం చేశారు. దీనిపై స్పందించిన ప్రధాని.. తనకు అభిస్తున్న ప్రజల ఆశీర్వాదాలు దేశానికి సేవ చేయాలన్న తన నిబద్ధతను మరింత పెంచుతాయని పేర్కొన్నారు. కాగా.. మోదీ బర్త్‌డే సందర్భంగా నేడు దేశవ్యాప్తంగా ప్రజలు 'ఆశీర్వాద్ కా దియా(ఆశీర్వాద దీపం)' కార్యక్రమం చేపట్టాలని బీజేపీ పిలుపునిచ్చింది. సెప్టెంబర్ 6 నుంచి 7 గంటల మధ్య ఇళ్లలో దీపాలు వెలిగించి మోదీ ఆయురారోగ్యాలు, విజయాన్ని ఆకాంక్షించాలని పార్టీ జాతీయాధ్యక్షుడు నితిన్ నబీన్ విజ్ఞప్తి చేశారు. తాను ఆశీర్వాద దీపం వెలిగిస్తానన్న ఆయన.. ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజాసేవే దేశసేవ అన్న సూత్రంతో మోదీ పనిచేస్తున్నారని నితిన్ నబీన్ పేర్కొన్నారు. ప్రధానిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూనే కొత్త విధానాలు, కార్యక్రమాలు, పథకాలను తీసుకొచ్చారన్నారు. ఇక మోదీ పుట్టినరోజు సందర్భంగా 'సేవా సంకల్ప్ అభియాన్' పేరుతో నెల రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని కూడా చేపట్టింది బీజేపీ. నేటి నుంచి అక్టోబరు 17 వరకు ఈ కార్యక్రమం కొనసాగనుంది. రక్తదాన శిబిరాలు, పరిశుభ్రత కార్యక్రమాలు, ప్రదర్శనలు, సదస్సులు, ప్రజా సంబంధ కార్యక్రమాలు వంటివి ఇందులో భాగం కానున్నాయి.

ఇద్దరి ఆస్తులపై విచారణ జరపాలి.. సీఎం రేవంత్‌కు కేటీఆర్ ఛాలెంజ్

హైదరాబాద్,

సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈరోజు(గురువారం) మీడియాతో మాట్లాడుతూ.. సీఎం పదవికి రేవంత్ కళంకం తెస్తున్నారని.. అన్ని రంగాల్లో రేవంత్ ప్రభుత్వం అట్టర్‌ఫ్లాప్ అంటూ వ్యాఖ్యానించారు. ఇది సర్వభ్రష్ట ప్రభుత్వమంటూ దుయ్యబట్టారు. శిఖర సమానమైన కేసీఆర్‌పై రేవంత్ నోరుపారేసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొన్నటి వరకు కేసీఆర్‌కు వెయ్యి ఎకరాలు ఉన్నాయన్నారని.. ఇప్పుడేమో కేసీఆర్‌కు 67 ఎకరాలు ఉన్నాయంటున్నారన్నారు. కేసీఆర్‌కు సీఎం రేవంత్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పెద్ద పదవిలోకి మారినా.. రేవంత్ బుద్ధి మారడం లేదంటూ విమర్శలు గుప్పించారు. 'కేసీఆర్ పుట్టినప్పుడు ఇల్లు రెండెకరాల్లో ఉండేది..మా తాతకు వందల ఎకరాల భూమి ఉండేది. ఇప్పుడు 67 ఎకరాల భూమి ఉండటం తప్పా?.. నేను యూఎస్‌లో ఉద్యోగం చేసి సంపాదించుకున్నా. రేవంత్ డిగ్రీ ఏడేళ్లు చదివినట్లు సర్టిఫికెట్స్ చెప్తున్నాయి.. గోడల మీద రాతలు రాసే నీకు జూబ్లీహిల్స్‌లో ఇల్లు ఎక్కడిది? మీ తమ్ముళ్లు ఏరో స్పేస్ కంపెనీలు ఎలా పెట్టారు? మా కులం వాళ్లందరి ఆస్తులు కేసీఆర్ ఖాతాలో వేస్తే ఎలా? కేసీఆర్ ఆస్తులు.. రేవంత్‌రెడ్డి ఆస్తులపై.. హైకోర్టు లేదా సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి. సీఎం రేవంత్ మా సవాల్‌ను స్వీకరించాలి.. మేం ఎలాంటి శిక్షకైనా సిద్ధం' అంటూ సవాల్ విసిరారు. 22ఏళ్లు మంత్రి, సీఎం ప్రకటనలు విరుద్ధంగా ఉన్నాయని కేటీఆర్ అన్నారు. సీఎం ఇల్లు నిషేధిత జాబితాలో ఎందుకు పెట్టకూడదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రికి ప్రత్యేకమైన చట్టాలు ఉన్నాయా అంటూ నిలదీశారు. బీఆర్ఎస్ నేతలపై సీఎం ఇష్టానుసారంగా ఆరోపణలు చేశారంటూ ఫైర్ అయ్యారు. రేవంత్ ప్రతి స్కీమ్‌లో స్కామ్ ఉంటుందని ఆరోపించారు. తమపై సస్పెన్షన్ ఎత్తివేస్తే సభకు వచ్చి చర్చల్లో పాల్గొంటామన్నారు. కళ్లలోకి కళ్లు పెట్టి చూడలేక కాదని.. కాలర్ పట్టుకుని ప్రశ్నిస్తామని తెలిపారు. ప్రభుత్వానికి దమ్ముంటే అసెంబ్లీని నెల రోజులు నిర్వహించాలని కేటీఆర్ పేర్కొన్నారు.

క్షుద్రపూజల ఆరోపణలు.. మహేశ్ గౌడ్, అద్దంకి దయాకర్‌పై హరీశ్ రావు పరువునష్టం దావా

హైదరాబాద్,

క్షుద్రపూజలు చేయిస్తున్నారన్న ఆరోపణలపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. తనపై ఉద్దేశపూర్వకంగానే అసత్య ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ నేతలపై మండిపడ్డారు.ఈ నేపథ్యంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌కు హరీశ్ రావు ఇప్పటికే లీగల్ నోటీసులు జారీ చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే/ఎంపీ కోర్టులో పరువు నష్టం దావా వేశారు. దీని దృష్ట్యా హరీశ్ రావు కోర్టులో హాజరై స్టేట్‌మెంట్ ఇవ్వనున్నారు.కాగా.. కాంగ్రెస్ హయాంలో రాష్ట్రంలో కరవు కాటకాలు రావాలని, దుర్భిక్షం తాండవం చేయాలని బీఆర్ఎస్ నేత హరీశ్ రావు క్షుద్రపూజలు చేయిస్తున్నారని.. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ రావు చేసిన ఆరోపణలు దుమారం రేపుతున్నాయి. ఈ ఆరోపణలను హరీశ్ రావు కొట్టిపారేశారు. రాజకీయ కక్షసాధింపు చర్యలలో భాగంగా ఈ అసత్య ప్రచారాలు, వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు.

తెలంగాణలో రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు కసరత్తు షురూ

హైదరాబాద్, సెప్టెంబర్ 17:

తెలంగాణలో రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు కసరత్తు మొదలైంది. 2027 మార్చిలో రెండు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. మహబూబ్‌నగర్–రంగారెడ్డి–హైదరాబాద్ ఎమ్మెల్సీ స్థానంతోపాటు, వరంగల్–ఖమ్మం–నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఓటర్ల జాబితా రూపకల్పనకు ప్రక్రియ ప్రారంభమైంది. సెప్టెంబర్ 28 నుంచి ఫారం–18 దరఖాస్తు స్వీకరణ ప్రక్రియ మొదలుకానుంది.నవంబర్ 6 వరకు ఈ దరఖాస్తులను స్వీకరించనున్నారు. నవంబర్ 25న ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నారు. అనంతరం డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితాను విడుదల చేస్తారు. ఇప్పటికే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా నమోదైన పాత ఓటర్లు కూడా ఈసారి కొత్తగా ఫారం–18 దరఖాస్తు సమర్పించాల్సి ఉంటుంది. అర్హత కలిగిన పట్టభద్రులు తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (జఋుూ ఐశ్రీఱఅస్త్రుఋ) అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది.

22ఏ పాపం కాంగ్రెస్‌ది కాదు.. బీఆర్ఎస్ భూ దోపిడీపై విచారణ: మహేశ్ గౌడ్

ఢిల్లీ,

: తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్‌తో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సమావేశమయ్యారు. పార్టీ అంతర్గత వ్యవహారాలు, పదవుల నియామకాలపై చర్చించారు.

అనంతరం మహేశ్ మీడియాతో మాట్లాడుతూ.. 22ఏ పాపం కాంగ్రెస్ పార్టీది కాదని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం భూ దోపిడీ చేసిందని ఆరోపించారు. ఉద్యమాలు చేసిన వారు సర్వం కోల్పోతే.. కేసీఆర్ కుటుంబం మాత్రం భూములను కొల్లగొట్టిందని విమర్శించారు. భూ దోపిడీపై విచారణ జరుగుతుందని తెలిపారు. జ్యుడీషియల్ విచారణ జరగాలా? లేదా? అనేది సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయిస్తారన్నారు. గత ప్రభుత్వ భూ దోపిడీపై ముఖ్యమంత్రి విచారణకు ఆదేశించడం అభినందనీయమని తెలిపారు. ప్రభుత్వంలో అభివృద్ధి పనుల వివరాలను అధిష్ఠానానికి వివరించనున్నట్లు చెప్పారు.'నా పదవికి మరో ఏడాది సమయముంది. మంత్రివర్గ విస్తరణ జరపాలా? లేదా? అన్నది సీఎం నిర్ణయం. రెండేళ్లలో సంస్థాగతంగా నేను సాధించిన విజయాలను అధిష్ఠానం పెద్దలకు చెప్పేందుకే ఢిల్లీకి వచ్చా. గాంధీభవన్ నుంచి పార్టీ నిర్మాణం వరకు సంస్థాగతంగా బలోపేతం చేశా. పెండింగ్‌లో డీసీసీ, గవర్నర్ కోటా ఎమ్మెల్సీ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియామకాలపై చర్చిస్తా. వీలైనంత త్వరలో డీసీసీ అధ్యక్షులను నియమిస్తాం. వివిధ కార్పొరేషన్ల పదవుల భర్తీపై చర్చిస్తా' అని మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు.

త్యాగధనుల స్ఫూర్తితో ప్రజా పాలనను మరింత బలోపేతం చేద్దాం

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా డీసీసీ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం (రెడ్ హౌస్) లో ఘనంగా జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా

డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య గారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎందరో మహనీయుల త్యాగాలు, అనేక పోరాటాల స్ఫూర్తితో రాచరిక పాలన నుంచి విముక్తి పొంది భారత యూనియన్‌లో విలీనమైన తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17కు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు. ఆ చారిత్రక ఘట్టాన్ని స్మరించుకుంటూ తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. స్వేచ్ఛ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రజల గౌరవం, హక్కులు, సంక్షేమాన్ని కాపాడుతూ, ప్రజల భాగస్వామ్యంతో, పారదర్శకతతో, సమానత్వంతో కూడిన ప్రజా పాలనను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. త్యాగధనుల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి గడపకు చేరేలా, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అందరం కలిసికట్టుగా పనిచేసి తెలంగాణను మరింత ప్రగతిపథంలో నడిపిద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు.

కోదాడలో మెగా జాబ్ మేళా - నిరుద్యోగ యువతకు సువర్ణావకాశం

మంత్రివర్యులు శ్రీ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, కోదాడ ఎమ్మెల్యే శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి గారి ఆధ్వర్యంలో కోదాడలో భారీ మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నారు.

ఈ జాబ్ మేళాకు 300కి పైగా ప్రముఖ కంపెనీలు హాజరుకానున్నాయి. 18 నుండి 35 ఏళ్ల నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాము.

తేదీ: సెప్టెంబర్ 19
సమయం: ఉదయం 8 గంటల నుండి
వేదిక: సెయింట్ జోసెఫ్స్ జజ= విద్యానిలయం, కోదాడ.

ఈ అవకాశాన్ని జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంగారు విజ్ఞప్తి చేశారు.

వామపక్ష - ప్రజాతంత్ర శక్తుల ఐక్యవేదిక సదస్సును జయప్రదం చేయండి

సెప్టెంబర్ 20న, సుందరయ్య విజ్ఞాన కేంద్రం, బాగ్ లింగంపల్లి, హైదరాబాదులో జరిగే వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐక్యవేదిక ఖుణఖీ సదస్సును జయప్రదం చేయాలని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో తేదీ.17.9.2026న పత్రిక ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బొజ్జ బిక్షమయ్య అధ్యక్షత వహించారు. వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐక్యత యొక్క ప్రాధాన్యతను వివరించారు. దేశంలోని పాలకవర్గాలు దోపిడీతో ప్రజల ముందు బట్టబయలు అయ్యాయి. వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐక్యత అనివార్యమైందన్నారు.

జస్ట్ చంద్రకుమార్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి మాట్లాడుతూ 80 ఏళ్ల స్వాతంత్రంలో ప్రజల దోపిడీ భారీగా పెరిగింది. బడా పెట్టుబడిదారుల 18.50 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేశారు. పెట్టుబడిదారులు ప్రభుత్వ బ్యాంకుల్లో రుణాలు ఎగ్గొడుతున్నారు. కౌలు రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. లక్షల మంది కాంట్రాక్టు ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు సమయానికి ఇవ్వడం లేదు. విద్య వైద్యం భారీ వ్యాపారం అయ్యింది. ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నారు. అవినీతి, కాలుష్యం, కల్తీ తారాస్థాయికి చేరింది. నిరుద్యోగం పెరిగింది. ఈ పాలకవర్గాలే ఈ దుస్థితికి కారణం.

నైనాల గోవర్ధన్ వామపక్ష ప్రజాతంత్ర ఐక్యవేదిక నాయకులు దేశంలోని జాతీయ ప్రాంతీయ పార్టీలు వారి దోపిడీతో ప్రజలలో విపరీతమైన వ్యతిరేకత ఏర్పడింది. అధికారానికి

వచ్చిన కేసీఆర్ భారీ అవినీతికి పాల్పడ్డారు. సుప్రీంకోర్టు జడ్జి అవినీతిని తేల్చినా చర్యలు తీసుకునే వారు లేరు. బిజెపి పెట్టుబడిదారుల సేవ చేస్తూ, యూపీఏ చెల్లింపుల పేరిట, అనేక రూపాల్లో భారీగా పన్నులు ప్రజలపై వేస్తుంది. రైతుల ఆదాయం రెండింతలు పెరగకపోగా మరింత దిగజారింది. సాలుకు రెండు కోట్ల నిరుద్యోగ హామీనీ ఉల్లంఘించి విద్యార్థులకు తీరని ద్రోహం చేస్తుంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం భారీ అవినీతి దోపిడీలో కూరుకుపోయింది.

ప్రజాతంత్ర ఐక్య వేదిక నాయకులు పాలకవర్గాలు ప్రజలకు ప్రత్యామ్నాయం కాదని, బహుజన సామాజిక శక్తులు వామపక్షాలతో ఐక్యం కావాలన్నారు. భౌగోళిక తెలంగాణ భూ కబ్జాల తెలంగాణ గా మారింది అన్నారు.

డాక్టర్ శ్రీనివాసరావు వామపక్ష ప్రజాతంత్ర ఐక్యవేదిక నాయకులు కమ్యూనిస్టులు ప్రజాతంత్ర శక్తులు మాత్రమే ప్రజల కొరకు నిలబడగలవు అన్నారు.

విజయ్ కుమార్ వామపక్ష ప్రజాతంత్ర ఐక్యవేదిక నాయకులు అట్టడుగు వర్గాలని పాలకవర్గాలు మోసం చేస్తున్నాయని, వాడుకుంటున్నాయని, వామపక్షాలతో ఐక్యం కావడం మాత్రమే మార్గమన్నారు.

నాగయ్య ఖుణ నాయకులు: ప్రజాతంత్ర శక్తులు, అశేష బాధిత ప్రజలందరూ వామపక్ష శక్తులతో ఐక్యం కావాలన్నారు.

డాక్టర్ నాగేశ్వరరావు వామపక్ష ప్రజాతంత్ర ఐక్యవేదిక నాయకులు హాజరైన పాత్రికేయులకు నాయకులకు ధన్యవాదాలు చెబుతూ దోపిడీ పాలకవర్గాలకు వ్యతిరేకంగా విద్యార్థి యువజన కార్మికులందరూ ఐక్యం కావాలని ముగించారు. మల్లేష రైతు సంక్షేమ సమితి రహీం న్యాయవాది, ప్రభు రైతు సంక్షేమ సమితి సాయి కిరణ్ రైతు సంక్షేమ సమితి నరసింహా రైతు సంక్షేమ సమితి పాల్గొన్నారు.

నైనాల గోవర్ధన్
వామపక్ష ప్రజాతంత్ర ఐక్యవేదిక ఖుణఖీ
తెలంగాణ

విమోచనా దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో గౌరవ ఇంచార్జ్ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారితో చిలువేరు శ్రీనివాస్ చైర్మన్ వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ాజ డిపార్ట్మెం

భద్రకాళి అమ్మ వారి సన్నిధిలో గద్వాల విజయలక్ష్మి గారితో
చిలువేరు శ్రీనివాస్ చైర్మన్ వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ాజ డిపార్ట్మెంట్

విమోచనా దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో గౌరవ కలెక్టర్ సత్య శారదా గారు పోలీస్ కమిషనర్ గౌరవ శ్వేత మేడం గారితో చిలువేరు శ్రీనివాస్ చైర్మన్ వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ాజ డిపార్ట్మెంట్

ఘనంగా శ్రీవిరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు

పట్టణ స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు ఆకారపు పరిపూర్ణాచారి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ :17 (అన్వేషనేత్రం):

జిల్లా కేంద్రంలోని స్వర్ణకారుల వీధిలో విశ్వకర్మ జయంతి సందర్భంగా పోతులూరి బ్రహ్మేంద్ర స్వామి ఆరాధన ఉత్సవాలు,విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవంను పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు ఆకారపు పరిపూర్ణాచారి మాట్లాడుతూ విరాట్ విశ్వకర్మ అనునిత్యం పూజ్యనీయుడని అన్నారు. చేతి వృత్తుల వారికి ఆదిదేవుడిగా విశ్వకర్మ పూజలు అందుకుంటున్నారని అన్నారు. విశ్వకర్మ జయంతి ఉత్సవాలను ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వామి వారి విగ్రహం ఏర్పాటు చేసి పూజించినట్లు తెలిపారు. ప్రత్యేక పూజలు, హోమం, అన్నదాన కార్యక్రమాలు

నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు దామోదరచారి, ప్రధాన కార్యదర్శి నారాయణదాసు నరసింహచారి, కోశాధికారి గుంటూరు శంకర్, నాయకులు బాణాల బ్రహ్మం, తొగటి మురళీ, నారాయణదాసు రామాచారి, కిరణ్, లక్ష్మణ్, వెంకటాచారి, బాణాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీయుత గౌరవనీయులైన మేడిపల్లి మండల తాహ శీ ల్దార్ .గారికి నమస్కరించి వ్రాయు మనవి(=×)గారి నిర్లక్ష్యం వలన ప్రభుత్వ స్థలా ల అన్యాక్రాంతము విషయమై. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి మండల పరిధిలోని సర్వేనెంబర్ 103 లో నీ ప్రభుత్వ స్థలం గత నాలుగు. ఐదు సంవత్సరాల నుండి అన్యాక్రాంతం అవుతున్న చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న ఇప్పటివరకు .వచ్చినటువంటి ప్రతి ఒక్క.ఆర్ ఐ.గారు సంబంధిత సిబ్బందితోపాటు అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్నటువంటి వారికి సహకరిస్తున్నారని వారి పైన విచారణ జరిపించాలని మనవి 2002లో ఇచ్చిన పట్టాలను 2021 నుండి 2026 వరకు ఇంకా కొనసాగుతున్నాయి 2002లో ఇచ్చిన పట్టాలు దాని కాలపరిమితి దాదాపుగా ఒక సంవత్సరం ఉంటుంది అలాంటిది 24 సంవత్సరాల తర్వాత కాలం చెల్లిన పట్టాలకు భూ నెంబర్లు తెచ్చుకొని య దేచ్ఛగా నిర్మాణాలు జరుగుతుంటే వచ్చిన ప్రతి ఎమ్మార్వోకు ఫిర్యాదు చేస్తుంటే నేను ఉన్నప్పుడు జరగడం లేదు నాకన్నా ముందు జరిగిన వాటికి నేనేలా బాధ్యుణ్ణి అవుతానని తప్పించుకుంటూ కాలయాపన చేసుకుంటూ అక్రమ నిర్మాణదారులకు సహకరిస్తున్న (=×) గార్లపైన విచారణ జరిపించి ప్రభుత్వ స్థలాన్ని కాపాడి ప్రజాప్రయోజనాల నిమిత్తమై భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా ప్రభుత్వ స్థలాన్ని కాపాడుతారని మీపై పూర్తి విశ్వాసంతో తమరికి మనవి చేస్తున్నాను అదేవిధంగా అక్రమ నిర్మాణదారులను 24 సంవత్సరాల నుండి మీరు ఇల్లు నిర్మించుకోకుండా

ఇంతకాలం ఎందుకు కా లయాపన చేశారని అడగకుండా వాళ్లకు తగిన సలహాలు సహకారాలు అందించడం వల్లనే ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతమవుతున్నాయి కనుక సంబంధిత మేడిపల్లి (=×)రాకేష్ గారి పైన విచారణ జరిపించి అసలు ఈ పట్టాలు ఇంత కాలము ఎక్కడున్నాయి 24 సంవత్సరాల తర్వాత బయటికి ఎలా వచ్చాయి దీనికి కారకులు ఎవరు విచారణ జరిపించి.ఆర్ఐ.గా రిపైన పూర్తిస్థాయి విచారణ జరిపించి వీరి పైన చట్టపైనమైన చర్యలు తీసుకోవాలని తమరికి మనవి చేస్తున్నాను??

.
ఇట్లు
తమ విధేయుడు.
వీజూ× ఖ మేడిపల్లి మండల కార్యదర్శి
ముడి మార్టిన్

అన్వేషణనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

ముదురుతున్న చమురు సంక్షోభం

పశ్చిమాసియాలో చెలరేగిన యుద్ధం ఇప్పట్లో సమసిపోయే సూచనలు కనిపించడం లేదు. పైగా యుద్ధం కొత్త ప్రాంతాలకు విస్తరిస్తూ, ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు పెను సవాలు విసురుతోంది. ఇరాన్-ఇజ్రాయెల్ ఘర్షణల ప్రభావం ఇప్పటికే గల్ఫ్ దేశాలకు పాకింది. తాజాగా సౌదీ అరేబియాలోని కీలక చమురు మౌలిక సదుపాయాలపై డ్రోన్ దాడులు జరగడం, ఈస్ట్- వెస్ట్ చమురు పైప్‌లైన్ మూసివేయడంతో పరిస్థితి పెనం మీదనుంచి పొయ్యిలోకి పడినట్లయింది. హర్మూజ్ జలసంధికి ప్రత్యామ్నాయంగా సౌదీ అరేబియా ఏర్పాటు చేసుకున్న 1200 కిలోమీటర్ల ఈ పైప్ లైన్ ద్వారా రోజుకు 40 లక్షల బ్యారెళ్ల వరకు చమురును తరలించవచ్చు. ప్రపంచ చమురు సరఫరాలో ఇది దాదాపు నాలుగు శాతం. ఈ పెట్రోలైన్‌ను మూసివేయడంతో భారత్ సహా అనేక దేశాలకు చమురు కొరత తప్పేలా లేదు. ఈ పైప్‌లైన్‌ను లక్ష్యంగా చేసుకుని హూతీలు దాడులకు పాల్పడుతున్నారు.

ఇప్పటికే ఎర్ర సముద్రంలో వ్యూహాత్మకంగా కీలకమైన హనిష్ దీవులను హూతీలు స్వాధీనం చేసుకున్నట్టు తాజా సమాచారం. బాబ్-అల్-మందెబ్ జలసంధికి సమీపంలో హూతీల ప్రభావం పెరగడం చమురు రవాణాకు మరో ముప్పుగా పరిణమిస్తోంది. బ్రిక్స్ ప్రకటనలకే పరిమితం కారాదు ాూఃజవతీఅంవఎవత్ ప్రపంచ చమురు రవాణాలో అత్యంత కీలకమైన రెండు సముద్ర మార్గాలపైనా ఒత్తిడి పెరగడం ఆందోళనకరం. దీని ప్రభావం చమురు మార్కెట్లపై ఇప్పటికే పడింది. బ్రెంట్ ముడిచమురు ధర 107 డాలర్లు దాటింది. ఇది కేవలం చమురు మార్కెట్ సమస్య కాదు. ముడిచమురు ధర పెరిగితే రవాణా వ్యయం పెరుగుతుంది. ఉత్పత్తి వ్యయాలు పెరుగుతాయి. ద్రవ్యోల్బణం అదుపు తప్పే అవకాశం ఉంటుంది. అభివృద్ధి చెందుతున్న దేశాల కరెన్సీలపై ఒత్తిడి పెరుగుతుంది. ప్రపంచ ఆర్థిక వృద్ధి మందగించే ప్రమాదం ఉంటుంది. అంటే పశ్చిమాసియా యుద్ధ ప్రభావం ప్రపంచంలోని ప్రతి కుటుంబంపైనా పడే పరిస్థితి ఏర్పడుతుంది. భారత్‌పై ఈ పరిణామాలు మరింత ప్రభావం చూపిస్తాయి. మన దేశం తన ముడి చమురు అవసరాల్లో అధిక భాగం దిగుమతుల ద్వారానే సమకూర్చుకుంటోంది. అందువల్ల అంతర్జాతీయ చమురు ధరల్లో భారీ పెరుగుదల దేశ వాణిజ్య లోటు, ద్రవ్యోల్బణం, రూపాయి విలువపై ప్రభావం చూపుతుంది. పెట్రోల్, డీజిల్ ధరలు మాత్రమే కాకుండా ఎరువులు, రసాయనాలు, రవాణా, పరిశ్రమల వ్యయాలపైనా దాని ప్రభావం ఉంటుంది. అయితే ప్రస్తుత సంక్షోభ సమయంలో భారత్ అంతగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదనీ, దేశంలో ఇంధన సరఫరాలు ప్రస్తుతం స్థిరంగానే ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం గట్టిగా చెబుతోంది. కానీ యుద్ధం ఎంతకాలం కొనసాగుతుందన్నదే అసలు ప్రశ్న. తాత్కాలిక అంతరాయాలను ఎదుర్కోవడం ఒక సవాల్ కాగా, నెలల తరబడి కొనసాగే చమురు సరఫరా సంక్షోభాన్ని ఎదుర్కోవడం మరో సవాల్. పశ్చిమాసియా యుద్ధానికి ముగింపు పలికితే తప్ప ఈ సంక్షోభం తీరదన్నది నిర్వివాదాంశం. ుతీఖఅంశ్రీఫ్‌అశీఉశీశీశ్రీం డ =వంశీబతీఎవం మరిన్ని కనుగొనండి వీఅశ్రీఞ్ఖతీఎ ఔఖతీ డ జశీఅటశ్రీఅష్ +వశీస్త్రతీఖజూష్ట్రఅఎ =వటవతీవఅఎవ ాశ్రీంశీ =ఖుఎ - చరిత్రను వక్రీకరించడం జాతికి ద్రోహమే యుద్ధంలో ఎవరు గెలిచారు, ఎవరు ఓడిపోయారు అన్న లెక్కల కంటే శాంతి ఎలా నెలకొంటుందన్నదే ముఖ్యమైనది. గల్ఫ్ దేశాలు ఇరాన్‌తో జరపాల్సిన చర్చలను వాయిదా వేయడం వల్ల పరిస్థితి ఎంత సున్నితంగా మారిందో చెప్పడానికి తాజా పరిణామాలే ఒక ఉదాహరణ. దౌత్య మార్గాలను మూసివేసి సైనిక మార్గాన్నే ఎంచుకుంటే సంక్షోభం మరింత విస్తరించే ప్రమాదం ఉంది. అమెరికా, యూరప్, గల్ఫ్ దేశాలు, ఇరాన్ తదితర పక్షాలు తమ తమ ప్రయోజనాల కంటే ప్రపంచ శాంతికి ప్రాధాన్యం ఇవ్వాల్సిన సమయం ఇది. ముఖ్యంగా హర్మూజ్, బాబ్-అల్-మందెబ్ వంటి అంతర్జాతీయ జలమార్గాల భద్రతకు బలమైన వ్యవస్థ అవసరం. చమురు సరఫరాను ఒక ఆయుధంగా మలచుకుని కొన్ని దేశాలు ప్రపంచాన్ని సంక్షోభంలోకి నెట్టడాన్ని ఇకపై చూస్తూ ఊరుకోలేం. పశ్చిమాసియా యుద్ధం ఇప్పుడు ఆ ప్రాంత ప్రజల సమస్యగా మాత్రమే మిగలలేదు. అది ప్రపంచ ఇంధన భద్రతకు, ఆర్థిక స్థిరత్వానికి, ఆహార భద్రతకు, అంతర్జాతీయ వాణిజ్యానికి సవాలుగా మారింది. బాంబుల మోత ఆగకపోతే చమురు ధరల మంట ప్రపంచమంతా వ్యాపించే ప్రమాదం ఉంది. అందుకే యుద్ధంలో మరో దాడి కోసం కాకుండా, శాంతి స్థాపన కోసం ప్రపంచ దేశాలు కృషి చేయాలి.

భారత ఇంధన ఎగుమతులు పెరుగుదల

న్యూఢిల్లీ :

రష్యా రిఫైనరీలపై దాడులు తీవ్రం కావడంతో ప్రపంచ ఇంధన మార్కెట్‌లో తీవ్ర ఇబ్బందులు మొదలయ్యాయి. దీంతో ఆ కొరతను భర్తీ చేయడానికి భారత్ తన ఇంధన ఉత్పత్తుల ఎగుమతులను వేగవంతం చేసింది. ప్రైవేటు రంగంలోని రిలయన్స్ ఇండిస్టీస్, నయారా ఎనర్జీ సంస్థలు బ్రెజిల్, తుర్కియే, యుఎఇ, పలు ఆఫ్రికా దేశాలకు భారీగా ఎగుమతి చేస్తున్నాయి. ఇప్పటి వరకు ఆయా దేశాలు రష్యాలో శుద్ధి చేసిన ఇంధనంపై ఇన్నాళ్లూ ఆధారపడ్డాయని ఎకనామిక్ టైమ్స్ కథనంలో పేర్కొంది. చమురు శుద్ధి సామర్థ్యం దెబ్బతినడంతో రష్యా దేశీయ అవసరాలపైనే ఎక్కువ దృష్టి సారించింది. శీతాకాలం సమీపిస్తుండటంతో.. రష్యాలో చమురు అవసరాలు భారీగా పెరగనున్నాయి. దీంతో సెప్టెంబర్ నెలలో రోజుకు రెండు లక్షల బ్యారెళ్ల ఇంధన ఎగుమతులను తగ్గించిందని క్లెప్లర్ నివేదికలో వెల్లడించింది. రిఫైనరీలు దెబ్బతినడం, పెట్రోల్, డీజిల్ ఎగుమతులపై నిషేధం వంటివి ప్రభావం చూపాయని ఆ సంస్థ నిపుణులు వెల్లడించారు. భారత్ నుంచి బ్రెజిల్‌కు శుద్ధి చేసిన ఇంధన ఎగుమతులు పెరిగి రోజుకు 97 వేల బ్యారెళ్లకు చేరాయి. ఆగస్టులో ఇవి కేవలం 40 వేల బ్యారెళ్లు మాత్రమే ఉన్నాయి. ఇక మన దేశం నుంచి తుర్కియేకు కూడా ఎగుమతులు అంతకు ముందు నెలతో పోలిస్తే 20 వేల బ్యారెళ్ల నుంచి 56 వేల బ్యారెళ్లకు చేరాయి. గతేడాది అసలు మన దేశం నుంచి తుర్కియేకు చమురు ఎగుమతి చేయలేదు. పై రెండు దేశాలకు అధికంగా రిలయన్స్ ఇండిస్టీస్ నుంచి ఎగుమతులు అవుతున్నాయి.



కార్ల అమ్మకాలకు జిఎస్‌టి జోష్

ఇక యుఎఇకి భారత్ నుంచి శుద్ధి చేసిన ఇంధన ఎగుమతి పెరిగింది. ఆగస్టులో 1.4 లక్షల బ్యారెళ్లు కొనుగోలు చేయగా.. సెప్టెంబర్‌లో 2.01 లక్షల బ్యారెళ్లకు చేరడం గమనార్హం. మొత్తంగా భారత్ నుంచి శుద్ధి చేసిన ఇంధన ఎగుమతులు గత నెల ఏకంగా 14 శాతం పెరిగి రోజుకు 1.59 మిలియన్ పీపాలుగా నమోదయ్యాయి.

కంపెనీ అవసరాలు తీర్చలేని వారు ఇంటికే

చర్యలు ప్రారంభించిన టిసిఎస్

న్యూఢిల్లీ :

ప్రఖ్యాత ఐటి సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) లేఆఫ్‌ల ప్రక్రియను ప్రారంభించింది. ప్రస్తుత ఆటోమేషన్ యుగంలో కంపెనీ అవసరాలను తీర్చలేని ఉద్యోగులను ఇంటికి పంపిస్తోంది. అయితే, దీర్ఘకాలం కంపెనీతో అనుబంధం కలిగిన ఉద్యోగులకు మాత్రం దాదాపు రెండేళ్ల వేతనం పరిహారంగా చెల్లించనుంది. ఈ ఏడాది జులైలో ప్రకటించిన 12 వేల మందికి లేఆఫ్‌ల ప్రకటనలో భాగంగా ఈ ప్రక్రియను చేపట్టింది. క్లయింట్ అవసరాలు తీర్చలేని, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా నైపుణ్యాలు లేని ఉద్యోగులను టిసిఎస్ తొలగిస్తోంది. ఇందులో భాగంగా మూడు నెలల నోటీసు పీరియడ్ ఇస్తోంది. అంటే ఆ మూడు నెలలకు కంపెనీ వేతనంగా చెల్లిస్తుంది. దీనికి అదనంగా ఆరు నెలల నుంచి 2 ఏళ్ల వరకు వేతనాన్ని పరిహార ప్యాకేజీ కింద చెల్లించనుంది. అయితే, ఎవరైతే 8 నెలలకు మించి బెంచ్‌పై ఉంటారో వారికి 'సింప్లర్ ప్యాకేజీ' మాత్రమే చెల్లిస్తారు. అంటే నోటీసు పీరియడ్ వేతనాన్ని మాత్రమే చెల్లిస్తారు.

గరిష్టంగా రెండేళ్లు

కంపెనీలో 10-15 ఏళ్లుగా ఉద్యోగం చేస్తూ తాజా లేఆఫ్‌లలో ఉద్యోగం కోల్పోయిన వారికి ఏడాదిన్నర వేతనాన్ని పరిహారంగా చెల్లిస్తారు. అదే 15 ఏళ్లు దాటిన వారికి గరిష్టంగా రెండేళ్ల వేతనంగా ఇస్తారు. దీంతోపాటు అదనంగా ఔట్‌ప్లేస్‌మెంట్ సేవలు లభిస్తాయి. అవసరమైన వారికి టిసిఎస్ కేర్స్ ప్రోగ్రామ్ కింద మానసిక ఆరోగ్యానికి సంబంధించిన చికిత్స లేదా థెరపీని అందిస్తారు. దీంతో పాటు రిటైర్మెంట్‌కు దగ్గరపడిన వారికి ముందస్తు ఉద్యోగ విరమణకు టిసిఎస్ అవకాశం కల్పిస్తోంది. వీరికి 6 నెలల నుంచి 2 ఏళ్ల వరకు వేతనాన్ని పరిహార ప్యాకేజీ చెల్లించడంతోపాటు బీమా ప్రయోజనాలను కల్పిస్తారు.

అన్వేషణనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

బిజినెస్..

పాత జిఎస్టి చివరి నెల ఆదాయం 3,653 కోట్లు

అమరావతి :

పాత జిఎస్టి ధరల మేరకు సెప్టెంబర్ నెలలో 3,653 కోట్లు వసూలైంది. ఈ ధరల మేరకు ఇదే చివరి నెల కావడం విశేషం. అయితే గత నెలలో చివరి తొమ్మిది రోజులు కొత్త జిఎస్ టి స్లాబులు అమలులోకి వచ్చినప్పటికీ మెజార్టీ రోజులు పాత స్లాబుల్లోనే ఉన్నాయి,. దీంతో ఆ నెలలో వచ్చిన ఆదాయాన్ని అంతా పాత జిఎస్టి కిందకే లెక్క వేసినట్లు అధికారులు చెబుతున్నారు. అక్టోబర్ కు సంబంధించి గణాంకాలు నవంబర్ లో సిద్ధమవుతాయని, వాటి ఆధారంగా కొత్త జిఎస్ టి స్లాబుల వల్ల కలిగే లాభ నష్టాలను అంచనా వేయడం సాధ్యమవుతుందని అంటున్నారు. తాజాగా వాణిజ్య పన్నులశాఖ వెల్లడించిన వివరాల మేరకు సెప్టెంబర్ 3,653 కోట్లు జిఎస్టిగా సమకూరింది. గత ఏడాది సెప్టెంబర్ నెల్లో 3,506 కోట్లు వసూలు కాగా, తాజా ఆదాయం సుమారుగా 650 కోట్లు ఎక్కువగా వచ్చింది. ఈ ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబర్ వరకు మొత్తం పన్నుల వసూళ్లు 26,685 కోట్లుగా తేలింది. ఇందులో జిఎస్టి ద్వారా 17,556 కోట్లు రాగా, రద్దయిన పాత పన్ను చట్టాల ద్వారా 127 కోట్లు, పెట్రోలియం ఉత్పత్తుల ద్వారా వచ్చే వ్యాట్ నుంచి 8,245 కోట్లు, మద్యంపై వ్యాట్ ద్వారా 494 కోట్లు, వృత్తి పన్ను ద్వారా 264 కోట్లు వచ్చినట్లు తేల్చారు. గత ఏడాది సెప్టెంబర్ వరకు పోల్చిచూస్తే పెట్రో ఉత్పత్తుల ద్వారా మాత్రం కేవలం 1.72 శాతమే ఆదాయం పెరగడం గమనార్హం. 2024లో 8,105 కోట్లు రాగా, ఈ ఏడాది 8,245 కోట్లు మాత్రమే పన్ను రూపంలో చేతికందింది.

రెట్టింపైన వసూళ్లు

జిఎస్టి అమలు ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు జిఎస్టి వసూళ్లు రెట్టింపయ్యాయి. గతేడాది కన్నా ఈ సెప్టెంబర్ లోనే కొంత వసూళ్లు పెరగడం విశేషం. 2017 సెప్టెంబర్లో 1,802 కోట్లు జిఎస్టి రూపంలో రాగా, 2018లో 2,023 కోట్లు, 2019లో 1,985 కోట్లు చేతికందాయి. ఆ తరువాత క్రమంగా పెరుగుతూ 2023 నాటికి 3,658 కోట్లుగా వసూళ్లు నమోదైంది.

రాచరిక పాలన, దొరల దాష్టీకం

అంతమైన సందర్భం.. భారతావనిలో
విలీనంతో మొదలైన ప్రజాస్వామిక ప్రస్థానం..
ప్రజాపాలనలో
జయ జయహే తెలంగాణ జనని జయకేతనం..
రాష్ట్ర ప్రజలందరికీ
తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు
వేముల వీరేశం – ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసన సభ్యులు

ఎస్ఎల్బీసీ సొరంగం 2028 నాటికి పూర్తి: మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ నియోజకవర్గంలోని ప్రతి ఎకరానికి సాగునీరు అందించడమే లక్ష్యం

నల్లగొండ, సెప్టెంబర్ 16 (అన్వేషనేత్రం ప్రతినిధి):ఎస్ఎల్బీసీ సొరంగం నిర్మాణాన్ని 2028 నాటికి పూర్తి చేసి నల్లగొండ నియోజకవర్గంలోని ప్రతి ఎకరానికి సాగునీరు అందించడమే తన లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. నియోజకవర్గాన్ని దేశంలోనే ఆదర్శంగా అభివృద్ధి చేస్తానని అన్నారు. తిప్పర్తి మండలంలోని అనిశెట్టి దుప్పలపల్లి నుంచి కంకణాలపల్లి, తందార్‌పల్లి, ఖాజీరామారం వరకు రూ.20 కోట్ల వ్యయంతో చేపట్టనున్న రహదారి విస్తరణ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. అనంతరం తిప్పర్తి మండల కేంద్రంలో రూ.111 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి, రహదారి విస్తరణ పనులకు, మాడుగులపల్లి మండలం చెరువుపల్లి గ్రామంలో రూ.35 కోట్లతో చేపట్టనున్న రహదారి విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాల్లో మంత్రి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రజా విశ్వాసం కోల్పోయింది: బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడో ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిందని, గత ఎన్నికల్లోనే ప్రజలు ఆ పార్టీకి, కేసీఆర్ కుటుంబానికి తగిన సమాధానం చెప్పారని వెంకట్‌రెడ్డి అన్నారు. కేటీఆర్ పాదయాత్ర చేసినా, పొర్లుదండాలు పెట్టినా తెలంగాణ ప్రజలు పట్టించుకోరని వ్యాఖ్యానించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డిలు అక్రమంగా భూములు సంపాదించుకుని ఆస్తులు పెంచుకున్నారని ఆరోపించారు. తాను మాత్రం ప్రజల అభిమానాన్ని సంపాదించుకున్నానని తెలిపారు. ఎస్ఎల్బీసీ పూర్తి చేయడమే లక్ష్యం: ఎస్ఎల్బీసీ సొరంగం నిర్మాణం పూర్తయితే నల్లగొండ నియోజకవర్గంలోని ప్రతి ఎకరానికి సాగునీరు అందుతుందని, రైతులు రెండు పంటలు పండించుకునే అవకాశం ఉంటుందని మంత్రి అన్నారు. సొరంగమార్గం కూలిపోయిన అనంతరం పనులను పునఃప్రారంభించి ఇప్పటివరకు 600 మీటర్ల మేర పనులు పూర్తిచేసినట్లు వెల్లడించారు. సొరంగ నిర్మాణాన్ని పూర్తి చేసి రెండు పంటలకు సాగునీరు అందిస్తే తన జీవితం ధన్యమవుతుందని పేర్కొన్నారు. రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యం: రాష్ట్రవ్యాప్తంగా రూ.23 వేల కోట్ల వ్యయంతో రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో రహదారులు నిర్మిస్తున్నామని, పంచాయతీరాజ్ రహదారుల కోసం రూ.16 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. నల్లగొండ నియోజకవర్గంలో హ్యామ్ విధానం ద్వారా రహదారులకోసం రూ.1,000 కోట్లతో రోడ్లు, భవనాల శాఖ రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి గ్రామంలో రూ.30 లక్షలతో రోడ్లు, మురుగుకాలువల పనులు మంజూరు చేస్తున్నామని, రహదారి సౌకర్యాలు మెరుగుపడితే వృత్తి, వాణిజ్యం, పరిశ్రమలు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని అన్నారు. రూ.200 కోట్లతో విద్యుత్ ఉపకేంద్రం: తిప్పర్తి, మాడుగులపల్లి మండలాల్లో భవిష్యత్తులో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా రూ.200 కోట్లతో 220 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని మంజూరు చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. ఇందుకోసం పజ్జూరు సమీపంలో 10 ఎకరాల స్థలాన్ని అధికారులు గుర్తించినట్లు తెలిపారు. దుప్పలపల్లి విద్యుత్ ఉపకేంద్రం మంజూరు చేశామని, వచ్చే వారంలో ఉపకేంద్రంతోపాటు స్వయం సహాయక సంఘాల సమాఖ్య భవనానికి శంకుస్థాపన చేస్తామని వెల్లడించారు. ఎస్ఎల్బీసీ ద్వారా సాగునీరు అందుబాటులోకి వస్తే రైతులు రెండు పంటలు పండించుకునే అవకాశం ఉంటుందని, దీనికి అనుగుణంగా అవసరమైన గ్రామాల్లో విద్యుత్ ఉపకేంద్రాలు మంజూరు చేస్తున్నామని అన్నారు. సిలార్‌మియాగూడెం చెరువును నింపేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులకు అండగా ఉంటాం: రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధితోపాటు రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తోందని వెంకట్‌రెడ్డి అన్నారు. పేదలకు స్మార్ట్ రేషన్ కార్డులు, సన్నబియ్యం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఒక్కో లబ్ధిదారునికి రూ.5 లక్షలు అందించి ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తున్నామని చెప్పారు. గతంలో ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ పథకాలను అమలు చేసినట్లు గుర్తుచేశారు. గ్రామాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించి వాటి రూపురేఖలు మార్చడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొని రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని విపత్కర పరిస్థితులు ఎదురైనా రైతులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పాల్గొన్నవారు: ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి వై.అశోక్‌రెడ్డి, రోడ్లు, భవనాల శాఖ అధికారులు, తిప్పర్తి మాజీ జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పొదారి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు అలుగుబెల్లి వెంకట్‌రెడ్డి, బద్దం రతిత సుధీర్, చింతకుంట్ల రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



అమరుల త్యాగాల ఫలితమే స్వరాష్ట్ర ఆకాంక్ష ఫలితం

రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మాత్యులు నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్: 17 (అన్వేషనేత్రం): అమరుల త్యాగాల ఫలితమే స్వరాష్ట్ర ఆకాంక్ష నెరవేరిందని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మాత్యులు నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలలో రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మాత్యులు నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా మంత్రి జాతీయ పతాకావిష్కరణగావించి, పోలీస్ లచే గౌరవ వందనం స్వీకరించి జాతీయ గీతాలాపన, రాష్ట్రీయ గీతాలాపన చేశారు. అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ తెలంగాణ ప్రజాపాలన దినోత్సవము జరుపుకుంటున్న శుభ

సందర్భంగా రాచరిక వ్యవస్థ నుండి ప్రజాస్వామ్య వ్యవస్థ ఆవిర్భావం కోసం.. అమరులైన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులకు, స్వాతంత్ర్య సమరయోధులకు మరియు తెలంగాణ అమరవీరులకు జోహార్లు ఘటిస్తూ సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజు, తెలంగాణ ప్రాంతం భారత్ యూనియన్లో విలీనమై నేటికి 78 సంవత్సరాలు పూర్తి చేసుకొని 79 వ సంవత్సరంలోకి అడుగిడుతున్న శుభసందర్భంగా ఈ రోజు ఇక్కడ హాజరైన ప్రజా ప్రతినిధులు, జిల్లా న్యాయమూర్తులు, అధికారులు, అనధికారులు, పాత్రికేయులు, ఉద్యమకారులు, కళాకారులు, కార్మిక, కర్షక, విద్యార్థినీ, విద్యార్థులకు, జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. "ఈ దేశం మన అందరిది అనే భావన ప్రతీ ఒక్కరిలో ఉండాలని" కలలు కన్న మహాత్మాగాంధీ ఆశయం, సుభాష్ చంద్రబోస్, సర్దార్ వల్లభాయ్ పటేల్, జవహర్ లాల్ నెహ్రూల నాయకత్వం, ప్రజల సుదీర్ఘ పోరాటంతో స్వతంత్ర భారతదేశం ఏర్పాటయింది. దేశమంతా 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్య సంబరాల్లో మునిగిపోతే బ్రిటన్ పార్లమెంటు ఆమోదించిన ఇండిపెండెన్స్ యాక్టు కారణంగా హైదరాబాద్ సంస్థాన ప్రజలు స్వేచ్ఛా స్వాతంత్ర్యానికి ఇంకా పోరాడాల్సి వచ్చింది. ఇండియా ఇండిపెండెన్స్ యాక్టు ప్రకారం హైదరాబాద్ సంస్థానం స్వతంత్రంగా ఉంటుందని నిజాం రాజు ప్రకటించారని నిజాం నిరంకుశ పాలనలో భూస్వామ్య, జాగీర్దారీ విధానం, వెట్టిచాకిరి, బలవంతపు పన్నుల వసూళ్లు, రజాకార్ల దాష్టీకం, ఆగడాలతో తెలంగాణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని దీంతో నిప్పు రవ్వ అడవిని అంటుకున్నట్టు చిన్న చిన్నగా మొదలైన నిజాం వ్యతిరేక పోరాటం తెలంగాణ మొత్తం వ్యాపించిందని రైతులు, మహిళలు, సకల జనులంతా ఏకమై ఆయుధాలు ధరించి, హైదరాబాదు సంస్థానాన్ని భారత యూనియన్లో విలీనం చేయాలని సాయుధ పోరాటం ఉధృతం చేశారని అన్నారు. హైదరాబాద్ రాష్ట్రంలో ప్రజలపై రజాకార్లు, జమీందార్ల దాడులు పెరుగుతున్నాయని గ్రహించిన అప్పటి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ మరియు హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్ సంస్థానాన్ని భారత దేశంలో విలీనం చేయాలని నిజాంకు రాయబారం పంపారని తమ సంస్థానాన్ని భారత్ లో విలీనం చేసేందుకు నిజాం అంగీకరించకపోవడంతో 1948 సెప్టెంబర్ 13న భారత సైన్యం రంగంలోకి దిగిందని దీనినే ఆపరేషన్ "పోలో" అని పిలిచారని తెలిపారు. ఒకవైపు సాయుధ పోరాటం.. మరోవైపు భారత సైన్యం రంగంలోకి దిగడంతో చేసేదేమీలేక అప్పటి నిజాం భారత యూనియన్లో విలీనానికి అంగీకరించి 17 సెప్టెంబర్, 1948 సాయంత్రం డెక్కన్ రేడియోలో ఇండియన్ యూనియన్లో చేరుతానని నిజాం ప్రకటించారని అదే సమయంలో భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు, ఆంధ్రప్రదేశ్ పేరుతో తెలుగు రాష్ట్రాలను కలపాలనే రాజకీయ ప్రతిపాదన ఒకటి ప్రారంభమైందని ఇక్కడ జరిగిన భాషోద్యమాలు, రాజకీయ ఉద్యమాలు, ప్రజా ఆకాంక్షమేరకు ఆంధ్రరాష్ట్రం, హైదరాబాదు రాష్ట్రాలను కలిపి ఆంధ్రప్రదేశ్ ను ఏర్పాటు చేసిందని దీంతో 1969 లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ప్రారంభమయ్యిందని తదుపరి ఏర్పాటు చేసిన జోనల్ వ్యవస్థ తెలంగాణ ప్రజల ప్రత్యేక రాష్ట్ర కాంక్షను తీర్చలేదు, అన్యాయాలను ఆపలేక పోయాయని ఫలితంగా తెలంగాణ మలిదశ ఉద్యమం ప్రారంభం అయ్యి 2011 నుండి తెలంగాణ ఐక్య కార్యాచరణ సమితి (జె.ఏ.సి.) నాయకత్వంలో తెలంగాణ విద్యార్థులు, ఉద్యోగ సంఘాలు, తీవ్ర ఉద్యమం చేశారని తెలంగాణ ఉద్యోగులు, కార్మికులు తమ ఉద్యోగాలను పణంగా పెట్టి 42 రోజుల పాటు సకలజనుల సమ్మె చేశారని దీనితో శ్రీమతి సోనియాగాంధీ తెలంగాణ బిడ్డల త్యాగాలను, పోరాటాలను

చూసి చలించి పోయి రాష్ట్ర ఏర్పాటుకు మార్గం సుగమమం చేస్తూ 2014 జూన్, 2 వ తేదీన "తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం" ఏర్పాటు చేయడం జరిగిందని అనంతరం ప్రత్యేక రాష్ట్రం కోసం 1969 తొలిదశ ఉద్యమం నుండి 2011 సకల జనుల సమ్మె వరకు ఎందరో బిడ్డలు ప్రాణత్యాగం చేశారు. అమరుల త్యాగాలను గుర్తించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. మన ప్రజా ప్రభుత్వం ఆ మహనీయుల ఆకాంక్షలను గౌరవిస్తూ కోఠి మహిళా విశ్వవిద్యాలయానికి 'చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం'గా, హ్యాండ్‌లూమ్ టెక్నాలజీ సంస్థకు 'కొండా లక్ష్మణ్ బాపూజీ' గారి పేరును సగౌరవంగా నామకరణం చేయడం జరిగింది.

పరిపాలన –– సంస్కరణలు ప్రజాపాలన ఒ ప్రజావాణి: ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక: ప్రభుత్వ సంక్షేమ ఫలాలు క్షేత్రస్థాయి సమస్యలను పరిష్కరించేందుకు 2026 మార్చి 6 నుండి జూన్ 12 వరకు చేపట్టిన 99 రోజుల కార్యక్రమంలో పారిశుద్ధ్యం, ఆరోగ్యం, రోడ్డు భద్రత, బాలల భద్రత, రైతు-మహిళా సంక్షేమం వంటి 10 ప్రధానాంశాలపై సూర్యాపేట జిల్లాలో విస్తృత కార్యక్రమాలు నిర్వహించి ఉత్తమ ఫలితాలు సాధించాం.

ప్రజావాణి ఒ సమస్యల పరిష్కారం : ప్రజా సమస్యల తక్షణ పరిష్కారం కోసం రాష్ట్ర స్థాయిలో ప్రతి మంగళ, శుక్రవారాల్లో ప్రజాదర్బార్, జిల్లా స్థాయిలో కలెక్టరేట్, డివిజన్, మండల స్థాయిల్లో ప్రతి సోమవారం ప్రజావాణి ద్వారా వేలాది అర్జీలను స్వీకరించి పరిష్కరిస్తున్నాం.

కోదాడ మెగా జాబ్ మేళా (19-09-2026): ఉమ్మడి నల్గొండ జిల్లా నిరుద్యోగ యువత కోసం ఈ నెల 19న కోదాడలోని సెయింట్ జోసెఫ్ సి.సి.ఆర్ విద్యాసంస్థలలో 300 పైబలుకు కంపెనీలతో భారీ మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నాం. యువత ఈ సదావకాశాన్ని ఉపయోగించుకోవాలి.

ప్రజా –– సంక్షేమ పథకాలు జిల్లా సమగ్రప్రగతి: మహాలక్ష్మి పథకం : జిల్లా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడం ద్వారా ఇప్పటివరకు 5 కోట్ల 81 లక్షల మంది ప్రయాణించి రూ.355 కోట్ల3 లక్షల మేర ఆదా చేసుకున్నారు. అలాగే రూ.500 కే వంట గ్యాస్ సిలిండర్ పథకం ద్వారా 4 లక్షల 5 వేల మంది వినియోగదారులకు 6 లక్షల 43 వేల సిలిండర్లపై రూ.19 కోట్ల సబ్సిడీ అందించాం.

గృహజ్యోతి పథకం : పేద కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం క్రింద జిల్లాలోని 1,91,803 లబ్దిదారులకు రూ.164 కోట్ల 77 లక్షల విద్యుత్ రాయితీని కల్పించాం.

రైతు భరోసా ఒ పంట ప్రణాళిక : వానాకాలం 2026 సీజన్‌కు సంబంధించి ఎకరానికి రూ.6,000 చొప్పున జిల్లాలోని 2 లక్షల 90 వేల మంది రైతుల ఖాతాల్లో రూ.364 కోట్ల8 లక్షలు జమ చేశాం.

ఎల్-నినో పరిస్థితులను అధిగమించేందుకు వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగును (నూనెగింజలు, ఆయిల్ పామ్ వంటి) ప్రోత్సహిస్తున్నాం.

రైతు బీమా : రైతు బీమా కింద మరణించిన 739 మంది రైతుల కుటుంబాలకు రూ.36 కోట్ల 95 లక్షల ఆర్థిక భరోసా అందించాం.

సన్న వరి పై బోనస్ : వరి సన్న ధాన్యం విక్రయించిన రైతులకు క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్‌గా రూ.118 కోట్ల41 లక్షలు చెల్లించాం.

సన్నబియ్యం పంపిణీ ఒ రేషన్ కార్డులు : జిల్లాలోని 3 లక్షల 72 వేల ఆహార భద్రతా కార్డుదారులకు ప్రతి నెలా రూ.27 కోట్ల వ్యయంతో 6,835 మెట్రిక్ టన్నుల సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నాం. నిరంతర ప్రక్రియగా ఇప్పటివరకు కొత్తగా 48 వేల 493 కొత్త రేషన్ కార్డులు జారీ చేయడమే కాక, ఒక లక్ష 64 మంది సభ్యుల పేర్లను చేర్చి స్మార్ట్‌కార్డులను అందజేస్తున్నాం.

గృహనిర్మాణం (ఇందిరమ్మ , 1దశ, 2దశ) : నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున జిల్లాకు 12,868 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా రూ.179 కోట్లు లబ్దిదారుల ఖాతాల్లో జమ చేశాం. హుజూర్‌నగర్‌లో రూ.74 కోట్ల80 లక్షలతో నిర్మించిన 2,160 ఒక పడక గది (1దశ) ఇండ్లు పూర్తికాగా మౌలిక సదుపాయాలకు మరో రూ.20 కోట్లు కేటాయించాం. జిల్లావ్యాప్తంగా రూ.185 కోట్ల 71 లక్షలతో 3,225 రెండు పడక గదుల (2దశ) గృహాలు పూర్తిచేసి 2,875 ఇండ్లను లబ్దిదారులకు అందజేశాం.

చేయూత ఒ మహిళా సాధికారత: జిల్లాలోని ఒక లక్ష 41 వేల 948 మంది పింఛన్‌దారులకు రూ.127 కోట్ల98 లక్షల పింఛన్లు అందజేశాం. ఇందిరా మహిళా శక్తికింద స్వయం సహాయక సంఘాలకు రూ.265 కోట్ల73 లక్షల బ్యాంక్ లింకేజీ, రూ.14 కోట్ల32 లక్షల వడ్డీలేని రుణాలు, స్త్రీనిధి ద్వారా రూ.18 కోట్ల75 లక్షల రుణాలు అందించాం.

విద్యా, వైద్య ఒ సామాజిక సంక్షేమ రంగాలు: ప్రతిష్ఠాత్మక విద్యా ప్రాజెక్టులు: హుజూర్‌నగర్, కోదాడ, తుంగతుర్తి నియోజకవర్గాల్లో రూ.600 కోట్లతో అత్యాధునిక 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్', కోదాడలో రూ.53 కోట్ల 15 లక్షలతో 'జవహర్ నవోదయ విద్యాలయం', హుజూర్‌నగర్‌లోని మఠ్ఠంపల్లిలో 100 ఎకరాల్లో రూ.126 కోట్లతో నూతన 'వ్యవసాయ కళాశాల' మరియు 4 మండలాల్లో రూ.40 కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ మంజూరు చేశాం.

పాఠశాల విద్యా పురోగతి: 2026-27 సంవత్సరానికి గాను ఈ జిల్లాలో కార్యక్రమం కింద ఇప్పటికే ఉన్న 10 పాఠశాలలతో పాటు అదనంగా మరో 68 పాఠశాలలు మంజూరు చేయబడ్డాయి. ఈ పాఠశాలలకు (223) డెస్క్‌టాప్‌లు మరియు ఇతర పరికరాలు సమకూర్చబడ్డాయి.

సామాజిక సంక్షేమం ఒ వసతి గృహాలు: ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాల్లో సుమారు 8,100 మంది విద్యార్థులకు వసతి, భోజన సదుపాయాలు కల్పించాం. విద్యార్థుల కోసం డైట్, కాస్మెటిక్ ఛార్జీలను పెంచి నాణ్యమైన పోషకాహారాన్ని అందిస్తున్నాం. జిల్లాలోని 1,209 అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ చేస్తున్నాం.

ఆరోగ్యశ్రీ ఒ వైద్య సేవలు: ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచి, ఈ ఒక్క సంవత్సరంలోనే 23,310 మందికి రూ.69.40 కోట్ల ఉచిత చికిత్సలు అందించాం. జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిద్వారా ఒక లక్ష 41 వేల 29 వేల సేవలు, 1,629 సుఖ ప్రసవాలు నిర్వహించాం. జిల్లాలో బాలికలకు వ్యాక్సినేషన్‌లో 76% సాధించి రాష్ట్రంలో 7వ స్థానంలో నిలిచాం.

సాగునీటి రంగం , పరిశ్రమలు : సాగునీటి ప్రాజెక్టుల పురోగతి: జిల్లాలోని 5 లక్షల 82 వేల ఎకరాల ఆయకట్టు ఆయకట్టు గలదు. ప్రస్తుత ఎల్-నినో ప్రభావం వలన వర్షపాతం తగ్గడం, జలాశయాల్లో నీటి నిల్వల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇస్తూనే, అందుబాటులో ఉన్న నీటిని ప్రణాళికాబద్ధంగా వినియోగించుకుని తగు చర్యలు చేపట్టడం జరిగింది.

మహాత్మా గాంధీ ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ (రూ.1,649 కోట్లు), జవహర్ జానపాడు కెనాల్ (రూ.292.08 కోట్లు), రాజీవ్ గాంధీ ఎత్తిపోతల (రూ.452.40 కోట్లు), అలాగే మరో 6 (బెట్టతండ, మోతె, రెడ్లకుంట, రాజీవ్ శాంతినగర్, నక్కగూడెం మరియు =-9) లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు రూ.496 కోట్ల18 లక్షలు కేటాయించాం. నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆధునికరణకు రూ.396 కోట్లు, మూసీ కాలువలకు రూ.75 కోట్ల35 లక్షలు మంజూరు చేసి 31 చెక్‌డ్యామ్‌ల నిర్మాణం పూర్తిచేశాం.

పరిశ్రమలు ఒ ఉపాధి కల్పన: పారిశ్రామిక విధానం ద్వారా రూ.395 కోట్ల61 లక్షల పెట్టుబడులతో 60 పరిశ్రమలు జిల్లాకు వచ్చాయి. మొత్తం 12 భారీ పరిశ్రమలు, 1,343 చిన్న తరహా పరిశ్రమల ద్వారా సుమారు 7,800 మందికి పైగా ఉపాధి లభించింది. ఎడీ–+ స్కీమ్ + కింద 38 లక్షల పనిదినాలు కల్పించి రూ.213 కోట్ల వేతనాలు చెల్లించాం.

శాంతిభద్రతలు ఒ ఫ్రెండ్లీపోలీసింగ్ : మహిళలు, చిన్నారుల భద్రత కోసం షీ టీమ్స్, భరోసా కేంద్రాలను పటిష్టం చేశాం. డయల్ 100/112 అత్యవసర పిలుపులకు జిల్లాలో రికార్డు స్థాయిలో సగటున 6.10 నిమిషాల్లోనే పోలీసులు స్పందించి రక్షణ కల్పిస్తున్నాం.

ముగింపు: తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలైన మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతు బరోసా, ఇందిరమ్మ ఇండ్లు మరియు చేయూత పథకాల అమలుకొరకు కృషి చేస్తు సూర్యాపేట జిల్లా సర్వతోముఖాభివృద్ధికి సహకరిస్తున్న గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎ. రేవంత్ రెడ్డి , గౌరవ పార్లమెంటుసభ్యులకు, శాసన మండలి సభ్యులకు, శాసన సభ్యులకు, స్థానిక ప్రజా ప్రతినిధులకు, జిల్లా ప్రజలకు, పాత్రికేయులకు మరియు జిల్లా అధికార యంత్రాంగానికి మరొక్కసారి శుభాభివందనాలు తెలియజేస్తున్నాను

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

సూర్యాపేట బాలభవన్ విద్యార్థులచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించి విద్యార్థులచే మంత్రి ఫోటోలు దిగుతూ వారిని ప్రోత్సాహించారు.

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పి కె నరసింహ, అదనపు కలెక్టర్ బి హరిసింగ్, డి ఆర్ ఓ ప్రేమ్ రాజ్, ఆర్డీఓ వేణుమాధవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ వీఆర్‌రెడ్డి, జిల్లా అధికారులు సిబ్బంది ప్రజా ప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

యాదాద్రి భువనగిరి జిల్లా :-

శ్రీ శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రామన్నపేట మండలం, మునిపంపుల గ్రామంలో ప్రతిష్ఠించిన గణపతి విగ్రహాల వద్ద స్వామి వారిని దర్శించుకుని పూజా కార్యక్రమం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ యువనేత వేముల విపుల్ గారు





అన్నిదానాల్లో అన్నదానం గొప్పది

మున్సిపల్ కౌన్సిలర్ బత్తుల ఝాన్సీ రమేష్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ :17 (అన్వేషనేత్రం):

అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని మున్సిపల్ కౌన్సిలర్లు బత్తుల ఝాన్సీ రమేష్, గాలి సాయికిరణ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని 43వ వార్డ్ నెహ్రూ నగర్ లో కౌన్సిలర్ బత్తుల ఝాన్సీ రమేష్ సౌజన్యంతో జరుగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల 38వ వార్షికోత్సవం సందర్భంగా నెలకొల్పిన వినాయకుని విగ్రహం వద్ద బత్తుల వెంకటరాజు రమణమ్మ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. గత 38 సంవత్సరాలుగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ వినాయక చవితి వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్నారు.ఆ గణనాథుని దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఉత్సవ కమిటీ వారికి సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దాతలు డాక్టర్ శ్రీరామ్ కుమార్ స్రవంతి, సుంకరి సందీప్ శ్రావణి,యాపాల వెంకటరెడ్డి అరవింద, మహమ్మద్ రఫీ, మట్టపల్లి లింగయ్య సత్యవతి, గుంజ రామకృష్ణ కోటేశ్వరి, శ్రీరామ్ భవాని,బత్తుల నాగరాజు, మెకానిక్ మస్తాన్, కుంచం దుర్గారావు,కరాటే సయ్యద్, మీనయ్య, వేముల మోహన్, నక్కల రవి, పామిశెట్టి బాలయ్య, నిఖిల్, వెంకన్న, రఘు, శ్రీనివాస్, లింగయ్య, ప్రమీల,లావణ్య, విజయ, రమణి, రమణ, పాల్గొన్నారు.

ఘనంగాప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

బిజెపి కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్: 17 (అన్వేషనేత్రం):

భారతదేశ కీర్తిపతాకాన్ని ప్రపంచవ్యాప్తంగా అగ్రస్థానంలో

నిలిపిన మన యుగపురుషుడు, గౌరవనీయ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను సూర్యాపేట నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కార్యాలయంలో అత్యంత వైభవంగా మరియు ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. బిజెపి సీనియర్ నాయకులు,మాజీ శాసనసభ్యులు సంకినేని వెంకటేశ్వరరావు సమక్షంలో, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల మధ్య ప్రధాని మోడీ జన్మదిన కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ, మోడీ ఆయురారోగ్యాలతో నూరేళ్లు వర్ధిల్లాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు సంకినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, దేశ సంక్షేమమే శ్వాసగా, దేశ రక్షణే ధ్యేయంగా అహర్నిశలు శ్రమిస్తున్న నిరుపమాన నాయకుడు నరేంద్ర మోడీ అని కొనియాడారు. మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం గత దశాబ్ద కాలంలో సాధించిన ప్రగతి, అమలు చేసిన సంక్షేమ పథకాలు భారతదేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగ్గవని ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లమల్ల నరసింహ, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండి అబిద్ ,పీఎం విశ్వకర్మ యోజన జిల్లా కన్వీనర్ సలిగంటి వీరేందర్, మండల అధ్యక్షులు అలుగుబెల్లి సైదిరెడ్డి , తాళ్లపల్లి మధు , మాధవరపు అనిల్ ,జిల్లా కౌన్సిల్ సభ్యులు పేర్వాల లక్ష్మణ్ రావు ,జిల్లా నాయకులు బండపల్లి శ్రీనివాస్, యార్లగడ్డ రామారావు, ఎలుగూరి రామ్మూర్తి , సిరిపంగి ప్రసాద్ , రాపోలు ఉపేందర్ ,బూర లక్ష్మణ్ గౌడ్ , ఎదుల గోపి యాదవ్ , బొల్లం సాంబశివరావు , శీలం శ్రీనివాస్ ,ధరావత్ లక్ష్మణ్, వలపట్ల మహేష్ , మహిళా నాయకురాలు గుండు కల్పన , వీరవెల్లి ఉమా , బొల్లం నాగమణి మరియు మండలాల నాయకులు మొండి కత్తి శివాజీ , తండ అంజయ్య , గన్నోజు భరత్ ,మోదాల శ్రీనివాస్ , మామిడి వెంకన్న, ఆరూరి సురేష్, పచ్చిపాల సైదులు, లుణావత్ రవీందర్, సంగు కరుణాకర్, కడారి రాజేందర్ రెడ్డి , పోల వెంకటేశ్వర్లు, శశిధర్ నాయుడు, నర్సింగ్ నరేష్ మరియు మోర్చాల అధ్యక్షులు మరియు మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

యువతను మోసం చేశారు.

గాంధీభవన్ :-

కేంద్రంలో అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి, ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ యువతను మోసం

చేశారని యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి విమర్శించారు.నరేంద్ర మోదీ యువతను మోసం చేసినందుకు నిరసనగా నేడు ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు జాతీయ యువజన కాంగ్రెస్ "మేరీ డిగ్రీ కా క్యా?" అనే నినాదంతో ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.ఈ ప్రచార కార్యక్రమాన్ని జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ గారు ఈనెల 16 న మధ్యప్రదేశ్ లో ప్రారంభించడం జరిగిందని అన్నారు.ప్రచార కార్యక్రమంలో భాగంగా గాంధీభవన్‌లో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌చార్జ్ సయ్యద్ ఖాలీద్ అహ్మద్ గారితో కలిసి యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి గారు విలేకరుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జక్కిడి శివచరణ్ రెడ్డి గారు మాట్లాడుతూ.. 12 ఏళ్ల క్రితం బీజేపీ ప్రధానమంత్రి అభ్యర్థిగా ఆచరణకు సాధ్యం కాని అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయ్యారని అన్నారు.

యువతకు ఏటా రెండు కోట్ల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చి, కనీసం వాటిని పట్టించుకోకుండా యువతను మోసం చేశారన్నారు. దేశంలో నేడు 50 లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ ఇప్పటికీ ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయకపోవడం బాధాకరమని అన్నారు.

నరేంద్ర మోదీ ప్రతి సందర్భంలో పదేపదే "అచ్చేదిన్" అని ప్రస్తావిస్తున్నారని, కానీ మోదీ పాలనలో అచ్చేదిన్ రాలేదని, ప్రజలకు "సచ్చేదిన్" వచ్చాయని విమర్శించారు.జాతీయ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో "మేరీ డిగ్రీ కా క్యా?" అనే కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా విస్తృతంగా నిర్వహించి, యువతకు 50 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ఒత్తిడి తీసుకొస్తామని పేర్కొన్నారు.అదేవిధంగా, బీజేపీకి చెందిన కేంద్ర మంత్రులు, ఎంపీలు సైతం దేశంలోని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.తక్షణమే కేంద్రప్రభుత్వం స్పందించి కేంద్రంలో ఖాళీగా ఉన్న 50లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను సంవత్సరంలోపు దశలవారీగా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నరేంద్ర మోదీ వచ్చే పుట్టినరోజు నాడు జాతీయ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ నివాసాన్ని మరియు రాష్ట్రంలో కేంద్ర మంత్రులు, బీజేపీ ఎంపీల నివాసాలను ముట్టడిస్తామని జక్కిడి శివచరణ్ రెడ్డి గారు హెచ్చరించారు.

సూర్యాపేట బంద్‌కు రైల్వే సాధన సమితి సంపూర్ణ మద్దతు

రైల్వే సాధన సమితి కన్వీనర్ దేగల జనార్ధన్, కో కన్వీనర్ రాచూరు ప్రతాప్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ :17 (అన్వేషనేత్రం): సూర్యాపేటకు బుల్లెట్ రైలు సాధన కోసం ఉద్యమిస్తున్న నాయకులు ఈ నెల 18న పిలుపునిచ్చిన సూర్యాపేట పట్టణ బంద్‌కు రైల్వే సాధన సమితి సంపూర్ణ మద్దతు ప్రకటించింది. బంద్‌కు కేవలం సంఘీభావం తెలియజేయడమే కాకుండా క్రియాశీలంగా పాల్గొనాలని నిర్ణయించినట్లు సమితి కన్వీనర్ దేగల జనార్ధన్, కో కన్వీనర్ రాచూరు ప్రతాప్ తెలిపారు. గురువారం సూర్యాపేటలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో గౌరవ సలహాదారు లింగంపల్లి భద్రయ్య, కన్వీనింగ్ కమిటీ సభ్యులు నల్లపాటి అప్పారావు, అక్కినేపల్లి రాముతో కలిసి వారు మాట్లాడారు.సూర్యాపేటకు సామాన్య రైలును సాధించడమే తమ సమితి తొలి ప్రాధాన్యతని, బుల్లెట్ రైలు కోసం ఉద్యమిస్తున్న నాయకులు బుల్లెట్ రైలుకు తొలి ప్రాధాన్యత ఇస్తున్నారని వివరించారు. అయితే రెండు ఉద్యమాల అంతిమ లక్ష్యం సూర్యాపేటకు రైల్వే సౌకర్యాన్ని

సాధించడమేనని పేర్కొన్నారు. బుల్లెట్ రైలు ఉద్యమ నాయకులు సైతం సామాన్య రైలు కోసం పోరాటానికి సిద్ధంగా ఉన్నందున బంద్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు తెలిపారు.సామాన్య రైలు, బుల్లెట్ రైలు కోసం జరుగుతున్న రెండు ఉద్యమాలను సూర్యాపేట ప్రజలు ఆదరిస్తున్నారని చెప్పారు. రెండు రైళ్లను సాధించాలన్నది ప్రజల ఆకాంక్షగా మారిందని, ఈ లక్ష్యంతో జరుగుతున్న పోరాటాల్లో పరస్పర సహకారం అవసరమని అభిప్రాయపడ్డారు. ప్రాధాన్యతల్లో తేడాలున్నప్పటికీ సూర్యాపేటకు రైల్వే సౌకర్యం సాధించాలనే ఉమ్మడి లక్ష్యం కోసం కలిసి పనిచేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.

వ్యాపార వర్గాలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొనాలి

సూర్యాపేట పట్టణ బంద్‌కు శ్రీ వాసవి సేవా సమితి సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు ఆ సమితి అధ్యక్షుడు బచ్చు పురుషోత్తం తెలిపారు. సూర్యాపేటకు రైల్వే సౌకర్యం సాధించడం పట్టణ అభివృద్ధితోపాటు వ్యాపార, వాణిజ్య రంగాల విస్తరణకు ఎంతో అవసరమని పేర్కొన్నారు. పట్టణంలోని వ్యాపార, వాణిజ్య సంస్థల నిర్వాహకులు స్వచ్ఛందంగా తమ సంస్థలను మూసివేసి బంద్‌లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. సూర్యాపేటకు రైలు సాధించాలనే ప్రజల ఆకాంక్షకు వ్యాపార వర్గాలు అండగా నిలవాలని కోరారు.

బంద్‌ను శాంతియుతంగా విజయవంతం చేయాలి

శుక్రవారం జరిగే బంద్‌లో రైల్వే సాధన సమితి కన్వీనింగ్ కమిటీ సభ్యులు, సమితి అభిమానులు, మిత్రులు, రైల్వే సౌకర్యాన్ని ఆకాంక్షించే ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. వ్యాపార, వాణిజ్య సంస్థలు, విద్యాసంస్థలు, హోటళ్లు, ఇతర సంస్థల నిర్వాహకులు బంద్‌కు సహకరించాలని కోరారు. వైద్యులు అత్యవసర వైద్యసేవలకు అంతరాయం కలగకుండా బంద్‌కు సంఘీభావం తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.సూర్యాపేటకు రైల్వే సౌకర్యం సాధించాలనే ప్రజల ఆకాంక్షను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంలో ఈ బంద్‌కు ప్రాధాన్యత ఉందని నాయకులు పేర్కొన్నారు. సామాన్య రైలు, బుల్లెట్ రైలు కోసం జరుగుతున్న రెండు ఉద్యమాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. శుక్రవారం జరిగే బంద్‌ను శాంతియుతంగా, స్వచ్ఛందంగా విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ శ్రీ వేముల వీరేశం గారు

ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్మల్ జిల్లా కేంద్రం, కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమానికి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల

వీరేశం గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ శ్రీ వేముల వీరేశం గారు , అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గారు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండే పరిపాలన అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా

పాలనను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాగారు , జిల్లా ఎస్పీ గారు , మరియు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విముక్తి పోరాటాల స్ఫూర్తి..
భారత ఐక్యతలో తెలంగాణ భాగస్వామ్యం..
ప్రజల భాగస్వామ్యంతో పారదర్శక పాలన..
ప్రతి ఒక్కరి సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం..

తెలంగాణ విమోచన దినోత్సవ శుభాకాంక్షలు

1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికీ మన తెలంగాణ నిజాం నిరంకుశ పాలనలోనే మగ్గిపోయింది ఆ తర్వాత జరిగిన ఎందరో మహావీరుల సాయుధ పోరాటాలు త్యాగాల ఫలితంగా 13 నెలల తర్వాత 1948 సెప్టెంబర్ 17న తెలంగాణకు నిజాం పాలన నుండి విముక్తి లభించింది భారతీయ యూనియన్ లో విలీనమైన స్వేచ్ఛ వాయువులు పీల్చిన చారిత్రాత్మక దినాన్ని పురస్కరించుకొని తెలంగాణ ప్రజలందరికీ విమోచన దినోత్సవం శుభాకాంక్షలు

రాచరికపు పాలన నుంచి విముక్తి..

భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక ఘట్టం..
ప్రజల భాగస్వామ్యం -- పారదర్శకమైన పాలన..
సర్వజన హితమే ప్రజా ప్రభుత్వ అభిమతం..
తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ
ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు!

వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

విద్య, వైద్య రంగాలను మరింత బలోపేతం చేయాలి

ప్రజలకు మరింత చేరువయ్యేలా వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలి

సమగ్ర జిల్లా అభివృద్ధే ధ్యేయంగా అధికారులు మరింత బాధ్యతతో పని చేయాలి

కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు అవసరమైన ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలి

అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలి

వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు, దిశా కమిటీ చైర్ పర్సన్ డా. కడియం కావ్య

జిల్లా అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సకాలంలో చేరేలా అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలని లివరంగల్ పార్లమెంట్ సభ్యురాలు, జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ (దిశా) కమిటీ చైర్ పర్సన్ డా.కడియం కావ్య అధికారులను అదేశించారు.మంగళవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు, పురోగతిపై జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ (దిశా) కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు, జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ (దిశా) కమిటీ చైర్ పర్సన్ డా.కడియం కావ్య, ఘనపూర్ (స్టేషన్) ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, డీసీపీ రాజమహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోం, దిశా కమిటీ సభ్యురాలు కేసిరెడ్డి మాధవి, దిశా కమిటీ సభ్యులు బక్క శ్రీను, కొర్ర వెంకటేష్ నాయక్, జనగామ మున్సిపల్ ఛైర్పర్సన్ కడకంచి బాలమణి, ఘనపూర్ (స్టేషన్) మున్సిపల్ ఛైర్మన్ తాటికొండ వినయ్ కుమార్ హాజరయ్యారు.ఈ సమావేశంలో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ..లి జిల్లాలో విద్యార్థుల సంక్షేమం, నాణ్యమైన విద్య అందించడం, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, విద్యా ప్రమాణాల మెరుగుదల కోసం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తీసుకుంటున్న ప్రత్యేక చొరవ అభినందనీయమని వరంగల్ పార్లమెంట్ సభ్యులు, దిశా కమిటీ చైర్ పర్సన్ డా.కడియం డా.కడియం కావ్య పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు అవసరమైన ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేసి, అర్హులైన లబ్ధిదారులకు వాటి ప్రయోజనాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎంపీ ల్యాడ్స్ నిధుల కింద మంజూరు చేసిన మూడు నెలల్లో పనులు ప్రారంభం కాకపోతే వెంటనే వాటిని రద్దు చేయాలని, వినియోగించిన నిధులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నవీకరించాలని అధికారులను ఆదేశించారు.

వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిషేధించిన పారక్వాట్ గడ్డి మందు వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని, పారక్వాట్ వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

విద్య, వైద్య రంగాలపై సూచనలు

పిల్లల్లో మానసిక వైకల్యాన్ని పాఠశాల స్థాయిలోనే గుర్తించే విధంగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. మానసిక సమస్యలను తగ్గించేందుకు సరైన శిక్షణ, మార్గదర్శకత్వం అందించాలని చెప్పారు. విద్యార్థుల్లో రక్తహీనతను అంగన్‌వాడీ, ప్రీ-ప్రైమరీ దశ నుంచే గుర్తించాలని, పోషకాహారం, అవసరమైన మందులు అందించడంతో పాటు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు.జాతీయ రహదారి--163లో మిస్సింగ్ సర్వీస్ రోడ్ల నిర్మాణ పురోగతిపై నేషనల్ హైవేస్ అధికారుల ద్వారా వివరణ అడిగి తెలుసుకున్నారు. రాఘవాపురం వద్ద వర్షపు నీరు జాతీయ రహదారిపై నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. చాగల్, ఘనపూర్, పెద్దపెండ్యాల ప్రాంతాల్లో నిర్మించిన సైడ్ డివైడర్లు ఉపయోగకరంగా లేవని పేర్కొని, వాటిని సరిచేయాలని ఆదేశించారు.

మాదకద్రవ్యాల నిర్మూలనకు కఠిన చర్యలు

జిల్లాలో మాదకద్రవ్యాలు, ఇతర మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని సూచించారు. అన్ని పాఠశాలల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, గుడ్ టచ్--బ్యాడ్ టచ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు.జిల్లాలో ఇప్పటికే అమలు చేస్తున్న కార్యక్రమాలతో పాటు మరిన్ని వినూత్న ఆలోచనలను ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని సూచించారు. కొత్త కార్యక్రమాలను కేవలం ప్రారంభించడమే కాకుండా, వాటి ప్రయోజనాలు విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లేలా సమర్థవంతమైన అవగాహన, ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతమవుతాయని వెల్లడించారు.ఈ దిశా సమావేశంలో ఆర్డీఓలు గోపీరాం, కిరణ్ ప్రకాష్, మునిసిపల్ కమిషనర్లు రాజశేఖర్ రెడ్డి, రాధాకృష్ణ, అన్ని శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ గారికి ఘనంగా వీడ్కోలు..

న్యూఢిల్లీ

ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్ గారు విదేశీ పర్యటనకు బయలుదేరుతున్న సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షురాలు శ్రీమతి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా వీడ్కోలు పలికారు..ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శ్రీ మహేశ్ కుమార్ గౌడ్ గారితో కలిసి ఢిల్లీలో మీనాక్షి నటరాజన్ గారిని కలిసిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు అంబేద్కర్ బుక్ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. విదేశీ పర్యటన విజయవంతంగా పూర్తిచేసుకుని క్షేమంగా తిరిగి రావాలని ఆకాంక్షిస్తూ ఆమెకు ఆత్మీయంగా సెండాఫ్ ఇచ్చారు.తెలంగాణ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మీనాక్షి నటరాజన్ గారు అందిస్తున్న నాయకత్వం, మార్గదర్శకత్వం పార్టీకి ఎంతో దోహదపడుతోందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలనే లక్ష్యంతో ఆమె చేపడుతున్న కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు.ఆప్యాయత, స్నేహపూర్వక వాతావరణంలో జరిగిన ఈ భేటీ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం మధ్య ఉన్న సమన్వయం, సాన్నిహిత్యానికి నిదర్శనంగా నిలిచింది.

డీసీసీ భవన్‌లో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డితెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండలోని జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యాలయంలో గురువారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల దశాబ్దాల నిరంకుశ పాలన నుంచి విముక్తికి, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు సెప్టెంబర్ 17వ తేదీ నిదర్శనమని పేర్కొన్నారు. సాయుధ పోరాట యోధుల వీరోచిత త్యాగాలు, అమరవీరుల బలిదానాల పునాదులపైనే నేడు తెలంగాణలో ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతోందని అన్నారు.గత పాలకుల హయాంలో ప్రజల గొంతుకలను అణచివేసే ప్రయత్నాలు జరిగాయని ఆమె విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజలకు చేరువగా 'ప్రజాపాలన' అందిస్తోందని తెలిపారు.నాడు సోనియా గాంధీ ఇచ్చిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలు ద్వారా ప్రజల వద్దకు తీసుకెళ్తోందని అన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రజా ప్రభుత్వానికి తలుపులు తెరిచి పనిచేస్తున్నామని పేర్కొన్నారు.వరంగల్ పార్లమెంట్ సభ్యురాలిగా నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పనిచేస్తానని ఎంపీ డాక్టర్ కడియం కావ్య పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ రాజేశ్వర్‌రావు, లైబ్రరీ ఛైర్మన్ అజీజ్‌ఖాన్, టీపీసీసీ అధికార ప్రతినిధి కూచన రవళి, జిల్లా ఛైర్మన్లు, పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, డివిజన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆర్‌జీపీఆర్‌ఎస్ నాయకులు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కాంగ్రెస్ సేవాదళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శిగా ఎండీ సనాకు కొత్త బాధ్యతలు

ఘనంగా సన్మానించిన యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెల్ల అజ్జు యాదవ్

సిద్దిపేట: నూతనంగా ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన ఎండీ సనాను యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెల్ల అజ్జు యాదవ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు, యువత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ఎన్ఎస్‌యూఐలో మరింత చురుకైన పాత్ర పోషించాలని అజ్జు యాదవ్ ఆకాంక్షించారు. నూతన బాధ్యతల్లో ఎండీ సనా విజయవంతంగా ముందుకు సాగాలని ఆయన అభిలషించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేత మీసం నాగరాజు యాదవ్, మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రజినీ పాల్గొని ఎండీ సనాకు శుభాకాంక్షలు తెలిపారు.

హమారా ప్రసాద్‌ను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి

ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు కనుక జానయ్య మాదిగ

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్: 17 (అన్వేషనేత్రం):

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కల్పితం అంటూ అంబేద్కర్ ను కల్పిత నాయకుడు అంటూ హేళన చేస్తూ మాట్లాడినటువంటి హమారా ప్రసాదును వెంటనే అరెస్టు చేసి ప్రభుత్వం అతన్ని కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు కనుకు జానయ్య మాదిగ, రాష్ట్ర కార్యదర్శులు చింత సైదులు మాదిగ, గూడపూరి ఉపేందర్ మండిపడ్డారు. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య ఆదేశానుసారం జిల్లా కేంద్రంలోని ఖమ్మం రోడ్డు అంబేద్కర్ విగ్రహం చౌరస్తా ముందు హమారా ప్రసాద్ దిష్టిబొమ్మను దహనం చేసి మీడియా సమావేశంలో మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పిత నాయకుడు అంటూ ఆయన రచించిన రాజ్యాంగాన్ని కించపరిచే విధంగా మాట్లాడినటువంటి హమారా ప్రసాద్ ను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ మండిపడ్డారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మొండి కత్తి లింగయ్య మాదిగ, సూర్యాపేట మండల అధ్యక్షులు చింత లింగయ్య మాదిగ, పంతం ఎల్లయ్య, రాజేందర్,తదితరులు పాల్గొన్నారు.

నిజాం నిరంకుశత్వాన్ని రజాకర్ల దౌర్జన్యాలను ఎదురించి తెలంగాణ స్వాతంత్ర సాధనలో అమరులైన వీరులకు నివాళాలు అర్పిస్తూ రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు
మీ
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్

ఆర్మూర్ శ్రీ నవనాథ సిద్ధేశ్వర దేవాలయాన్ని సందర్శించిన ప్రభుత్వ విప్ శ్రీ వేముల వీరేశం గారు

నిజామాబాద్ జిల్లా :-

ఆర్మూర్ పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ నవనాథ సిద్ధేశ్వర దేవాలయాన్ని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు సందర్శించారు.ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు వేదమంత్రాలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రభుత్వ విప్ గారికి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

ఆట

బుమ్రాను ఎదుర్కొనేందుకు మా వద్ద వ్యూహాలు ఉన్నాయి

గాయం నుంచి కోలుకుని తిరిగి జట్టులోకి వస్తున్న టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాను ఎదుర్కోవడానికి తమ వద్ద ప్రత్యేక వ్యూహాలున్నాయని ఆఫ్ఘనిస్థాన్ కెప్టెన్ ఇబ్రహీం జద్రాన్ ధీమా వ్యక్తం చేశాడు. ఆదివారం (సెప్టెంబరు 13) అరుణ్ జైట్లీ స్టేడియంలో జరగనున్న తొలి టీ20కి ముందు జద్రాన్ మీడియాతో మాట్లాడాడు. బుమ్రా రాకతో భారత బౌలింగ్ విభాగం పటిష్ఠంగా మారినప్పటికీ, అతడిని సమర్థంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశాడు. “జస్ప్రీత్ బుమ్రా ప్రపంచంలోని అత్యుత్తమ బౌలర్లలో ఒకడు. నాకు ఇష్టమైన ఫాస్ట్ బౌలర్ కూడా అతడే. అయితే మేం ఏ విషయాన్నీ క్లిష్టంగా మార్చుకోం. అతడి కోసం మా వద్ద మంచి ప్రణాళిక ఉంది. అతడి బౌలింగ్‌ను ఎలా ఎదుర్కోవాలనే దానిపై స్పష్టమైన అవగాహనతో ఉన్నాం. బుమ్రాతో పాటు భారత జట్టుపైనా మెరుగైన ప్రదర్శన చేస్తామని ఆశిస్తున్నాం” అని జద్రాన్ తెలిపాడు. టీమిండియా యువ సంచలనం, లెఫ్ట్ హ్యాండ్ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీపై కూడా ప్రత్యేకంగా దృష్టి సారించామని జద్రాన్ వెల్లడించాడు. “ఐపీఎల్‌లో అతడిని ఎదుర్కొన్న మా జట్టు ఆటగాళ్ల నుంచి కీలక సమాచారం సేకరించాం. ఇప్పటికే అతడి వీడియోలను విశ్లేషించాం. సరైన సమయంలో సరైన ప్రణాళికలను అమలు చేయడంపైనే మా దృష్టి ఉంది” అని వివరించాడు. భారత్‌లో ఆడటం తమకు కొత్తేమీ కాదని, ఇక్కడి పరిస్థితులపై సంపూర్ణ అవగాహన ఉందని జద్రాన్ అన్నాడు. “గతంలో టీ20 ప్రపంచకప్, వన్డే ప్రపంచకప్‌లతో పాటు ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడాం. 2024లో బెంగళూరులో జరిగిన టీ20లో రెండు సూపర్ ఓవర్ల వరకు మ్యాచ్ సాగింది. భారత్‌పై మేం ఎప్పుడూ మెరుగైన క్రికెట్ ఆడాం. అయితే ఇప్పటివరకు వారిపై సిరీస్ గెలవలేదు. ఈసారి ఆ రికార్డును బద్దలు కొట్టి సిరీస్ గెలవడమే మా లక్ష్యం” అని పేర్కొన్నాడు. రషీద్ ఖాన్ నుంచి టీ20 కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించడంపై మాట్లాడుతూ, తమ మధ్య మంచి అవగాహన ఉందని, ఇది జట్టుకు మేలు చేస్తుందని తెలిపాడు. కొత్త కోచ్ రిచర్డ్ పైబస్ మార్గదర్శకత్వంలో జట్టు మరింత మెరుగవుతోందని, గతంలో తాము బలహీనంగా ఉన్న అంశాలపై దృష్టి సారించి మెరుగుపరుచుకుంటున్నామని వివరించాడు. భారత గడ్డపై వారికే ఆతిథ్యమివ్వడం తమ క్రికెట్ చరిత్రలో ఒక అపూర్వ ఘట్టం అని జద్రాన్ అభివర్ణించాడు. కెప్టెన్‌గా ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలి, సరైన సమయంలో సరైన నిర్ణయాలు ఎలా తీసుకోవాలనే దానిపై దృష్టి పెడుతున్నానని, ఈ కొత్త బాధ్యతను ఆస్వాదిస్తున్నానని అన్నాడు.

హైదరాబాద్ రంజీ జట్టు కెప్టెన్‌గా సిరాజ్

రంజీ ట్రోఫీ కొత్త సీజన్‌కు హైదరాబాద్ జట్టు కొత్త ఉత్సాహంతో సిద్ధమవుతోంది. భారత స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్‌కు జట్టు పగ్గాలు అప్పగించింది హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ). 2026-27 సీజన్‌లో హైదరాబాద్‌కు సిరాజ్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. చామా మిలింద్‌ను వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేశారు. అక్టోబర్ 11 నుంచి రంజీ ట్రోఫీ ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్‌లో త్రిపురతో హైదరాబాద్ తలపడనుంది. హైదరాబాద్ ఎలైట్ గ్రూప్-బిలో ఉంది. సౌరాష్ట్ర, కర్ణాటక, పంజాబ్, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, అసోం, త్రిపుర ఈ గ్రూపులో ఉన్నాయి. ఇటీవల శ్రీలంక పర్యటనలో సిరాజ్ ఆశించిన స్థాయిలో వేగం చూపలేకపోయాడు. సాధారణంగా గంటకు 140 కిలోమీటర్లకు పైగా వేగంతో బంతులు వేసే అతడు.. అక్కడ 120 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేశాడు. రెండు మ్యాచ్‌ల్లో 44 ఓవర్లు వేసి నాలుగు వికెట్లు తీసుకున్నాడు. రెండు నెలల విరామం తర్వాత నేరుగా మ్యాచ్ ఆడటంతో తన బౌలింగ్ లయ దెబ్బతిన్నట్లు సిరాజ్ తెలిపాడు. రన్‌అప్‌లో అడుగులు సరిగ్గా పడకపోవడంతో వేగం తగ్గిందని చెప్పాడు. దులీప్ ట్రోఫీ ఫైనల్లో మాత్రం సిరాజ్ తిరిగి లయ అందుకున్నాడు. శ్రీలంక నుంచి వచ్చిన కొన్నిరోజులకే చెన్నై మ్యాచ్ ఆడినా.. దేశం తరఫున ఆడేటప్పుడు సాకులు చెప్పకూడదని స్పష్టం చేశాడు. జట్టు కోసం పూర్తి స్థాయిలో కష్టపడటమే తనకు ముఖ్యమని చెప్పాడు. ఇప్పుడు హైదరాబాద్ కెప్టెన్‌గా సిరాజ్ ముందు మరో సవాలు ఉంది. నాయకత్వంతో పాటు బంతితోనూ సత్తా చాటేందుకు అతడికి రంజీ సీజన్ మంచి అవకాశం కానుంది.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక



సినిమా
CINEMA

ఫ్యామిలీతో కలిసి చూడదగ్గ మూవీ మండాడి

సూరి, సుహాస్ మెయిన్ లీడ్స్ గా తెరకెక్కిన తమిళ్ సినిమా ‘మండాడి’. ఎల్రెడ్ కుమార్ సమర్పణలో ఆర్ఎస్ ఇన్ఫోటైన్‌మెంట్ బ్యానర్ పై ఎల్రెడ్ కుమార్ నిర్మాణంలో మతిమారన్ పుగళేంది దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కింది. ఈ సినిమాలో మహిమా నంబియార్ హీరోయిన్‌గా నటించగా.. సత్యరాజ్, రవీంద్ర విజయ్, మిథున్, బాల శరవణన్.. పలువురు కీలక పాత్రలను పోషించారు. మండాడి సినిమా నేడు సెప్టెంబర్ 10న తమిళ్, తెలుగులో రిలీజ్ అయింది. కళింగపట్నంను సట్టపులి(సుహాస్) రూల్ చేస్తూ ఉంటాడు. ఆ ఊళ్ళో సముద్రంలో జరిగే పడవపోటీలు ఎన్నో ఏళ్లుగా చాలా ఫేమస్. 20 ఏళ్లుగా సట్టపులి సునామి రైడర్స్ టీమ్ తో ఆ ఊరిని గెలిపిస్తూ ఉంటాడు. శ్రీను(రవీంద్ర విజయ్) కొడుకు మల్లేష్(మిథున్ జై శంకర్) పడవల పోటీకి సంబంధించిన ఓ విషయంలో గొడవ జరిగి సట్టపులి కొడుకుపై దాడి చేస్తాడు. అది మిస్ అవ్వడంతో ఓ అమ్మాయి సాయంతో హైదరాబాద్ లో ఉన్న ముత్తు కాళీ(సూరి) దగ్గర తలదాచుకుని ఉంటాడు. ముత్తుకాళీ పెళ్లి చేసుకోకుండా సింగిల్ గా ఉంటూ ఓ స్విమ్మింగ్ పూల్ లో పనిచేస్తూ ఉంటాడు. కానీ సట్టపులి మనుషులు మల్లేష్ ని చంపడానికి అక్కడికి కూడా రావడంతో 20 ఏళ్లుగా ఊరికి వెళ్లని ముత్తుకాళీ మల్లేష్ ని తీసుకొని ఊరికి వస్తాడు. అక్కడ పెద్దలు సట్టపులికి ముత్తుకాళీ మధ్య రాజి కుదర్చాలని ట్రై చేసినా అక్కడ పెద్ద గొడవ అవుతుంది. దాంతో కళింగపట్నం నుంచి రెండు టీమ్స్ పోటీ చేయాలి ఎవరు ఓడిపోతే వాళ్ళు ఆటని వదిలేయాలి అని నిర్ణయిస్తారు. పోటీకి కొన్ని రోజులు సమయం ఉండటంతో కొత్తవాళ్లకు ముత్తుకాళీ తన కళింగ వారియర్స్ టీమ్ గా ట్రైనింగ్ ఇస్తూ ఉంటాడు. సట్టపులి, అతని కొడుకు పోటీ ఎలాగైనా గెలవాలని కుట్రలు పన్నుతూ ఉంటారు. ఓ ప్రాక్టీస్ మ్యాచ్ లో ముత్తుకాళీ టీమ్ పడవ బోల్తా పడి పోటీలో ఉన్నవాళ్లు హాస్పిటల్ పాలవుతారు. దీంతో కళింగ వారియర్స్ కి పోటీల్లో ఎలా పాల్గొనాలో అర్థం కాదు. మరోవైపు 20 ఏళ్ళ క్రితం ముత్తుకాళీ ఒకప్పుడు తన తల్లి ఏంజిల్ (మహిమా నంబియార్)ని ప్రేమించిన వ్యక్తి అని తెలిసి మల్లేష్ ముత్తుకాళీ పై కోపంగా ఉంటాడు. అసలు 20 ఏళ్ళ క్రితం ఆ ఊళ్ళో ఏం జరిగింది? బెస్ట్ ఫ్రెండ్స్ గా ఉండే సట్టపులి -- ముత్తుకాళీ శత్రువులు ఎలా అయ్యారు? ఏంజిల్ -- ముత్తుకాళీ ప్రేమ ఎందుకు విఫలమైంది? పోటీలో గెలవడానికి సట్టపులి చేసే కుట్రలు ఏంటి? ఫైనల్ పోటీలో ముత్తుకాళీ టీమ్ గెలుస్తుందా? సముద్రంలో జరిగే సంఘటనలు ఏంటి.. ఇవన్నీ తెలియాలంటే తెరపై చూడాల్సిందే.

‘మహేంద్రగిరి వారాహి’ సస్పెన్స్ థ్రిల్లర్

టాలీవుడ్ నటుడు సుమంత్ ఇటీవల అనగనగా, న్యూటన్ థర్డ్ లా వంటి సినిమాలతో మంచి సక్సెస్ అందుకున్నారు. అదే జోష్?లో ఆయన తాజాగా మహేంద్రగిరి వారాహి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. దేవుడు, దెయ్యాలపై ఏ మాత్రం నమ్మకంలేని సిద్ధార్థ్ (సుమంత్) తన యూట్యూబ్ ఛానెల్?తో ప్రజకలను చైతన్యవంతులను చేస్తుంటాడు. అందులో మూఢ నమ్మకాల ప్రచారంతో జనాలను దోచుకునే బురిడీ బాబాల బండారాలకు సంబంధించిన వీడియోలు తన యూట్యూబ్ ఛానెల్?లో పోస్టు చేస్తుంటాడు. అయితే తన సోదరుడు రాజీవ్ (కమల్ కామరాజు)కి పెళ్లి ఖాయం అవుతుంది. కానీ, అతడి జాతకంలో అపమృత్యు దోషం ఉందని, వారాహి అమ్మవారికి పూజలు చేస్తే అది తొలగిపోతుందని చెప్తారు. ఇందుకోసం అతడు విజయనగరంలోని మహేంద్రగిరి ఆలయానికి వెళ్తారు. పూజలు పూర్తయ్యాక రాజీవ్‌తో పాటు ఆ మహేంద్రగిరి రాజ వంశీకుడు నాగేంద్రవర్మ (వంశీ చాగంటి) కన్నుమూస్తారు. దీంతో గత 150ఏళ్లుగా ఆ కుటుంబంలో పుట్టిన మగబిడ్డ ఎవరైనా 33వ పుట్టినరోజునే మరణిస్తారన్న ఆసక్తికర విషయం సిద్ధార్థ్‌కి తెలుస్తుంది. ఆ కుటుంబానికి వారాహి అమ్మవారి శాపంతోనే అలా జరుగుతుందని ఊళ్లో నమ్ముతారు. దీంతో ఆ మరణాల వెనుకు ఉన్న రహస్యాన్ని ఛేదించేందుకు సిద్ధార్థ్ రంగంలోకి దిగుతాడు. ఆ తర్వాత ఏం జరిగింది? అది అమ్మవారు శపమేనా? అసలు సిద్ధు అన్న చావుకి, మహేంద్రగిరి వంశానికి ఉన్న సంబంధం ఏంటి? అనేది బిగ్?స్క్రీన్?పై చూసి తెలుసుకోవాల్సిందే! మహేంద్రగిరి సంస్థానంలోని ఒక రాజవంశం చేసిన పొరపాటు వల్ల, వారాహి అమ్మవారి ఆగ్రహానికి గురై ఆ కుటుంబంలోని మగవాళ్లంతా 33వ పుట్టినరోజు నాడే చనిపోతుంటారు. దీంతో ఇది ‘మురారి’ సినిమాను గుర్తు చేస్తుంటుంది. కానీ ఇందులో ప్రతీకార నేపథ్యం కథకు కొత్త లుక్ తెచ్చింది. సిద్ధు జొన్నలగడ్డ పాత్ర చుట్టూ నడిచే డ్రామా, హీరో ఫ్యామిలీ మహేంద్రగిరిలో అడుగుపెట్టాక వచ్చే ట్విస్ట్‌లు తో డైరెక్టర్ సంతోష్ ఈ మూవీని చాలా గ్రిప్పింగ్‌గా, వేగంగా ముందుకు నడిపించారు. ఇక ప్రీ ఇంటర్వెల్ సీన్స్?తో కథ ఆసక్తికరంగా మారుతుంది.



Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434